ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 848

ఉదయం 122410

Telephone : 4343

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

చందా రేట్లు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై
ఒక మాసానికి	3.75	4.25
మూడు మాసాలకు	11.25	12.75
ఆరు మాసాలకు	22.50	25.50
సంవత్సరానికి	45.00	50.00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఈ వారం చూడండి :
సినిమానిసి (సైకిక సినిమా వారపత్రిక)
సెప్టెంబరు 3 సంచిక విడుదలయింది.
ఇదేమిటి ? (హీరోల కథిక)
తెరమీద ముద్దులు — తారల పోటుగాలు
భానువారం — సినిమాకో కథ
ఇంకా ఇంకా ఇంకా బొమ్మలు
వంట పెట్టులో పట్టిన ఏర్పాటుకోసం
ఆగస్టు 27. సెప్టెంబరు 3 సంచిక కలిసివచ్చింది
దిన పత్రిక సైజు — 4 పేజీలు 15 పైసలు
వివరాలకు : మేనేజర్. సినిమానిసి
8 నాగార్జున నగర్. మద్రాసు.24

సంపుటి 8 :: సంచిక 62 | విజయవాడ, సెప్టెంబర్ 1, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

మునిసిపాలిటీలకు అదనపు పన్నులు విధించే అధికారం

నూతన నిబంధనల ననుసరించి వచ్చే అక్టోబర్ నుంచి అప్పగింత

లోకంతీరు

"రవిన్ కాలవ అంటారు, ఇదేనా ?"

"కాదండీ ! వీసెంట్ కాలవ- కాదు. వీసెంటురోడు అంటారు దీన్ని !"

64 మునిసిపాలిటీలకు సెప్టెంబర్‌లో ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 31 —

మునిసిపాలిటీల కొత్త చట్టం (1965) వచ్చే అక్టోబర్ నుంచి అమలులోకి వస్తుంది.

నూతన చట్టం ప్రకారం అప్పటినుంచి కొత్తగా పన్నులను విధించే హక్కు, ఆస్తిపన్ను హెచ్చించే అధికారం కలిగి వుంటాయి.

ప్రజాభిప్రాయ సేకరణకు ఈ నిబంధన ఒక గెజిట్‌లో ప్రకటించాలి. అదు వారాలలో ప్రజలు తమ అభిప్రాయం తెలియజేయవచ్చు.

అక్టోబర్‌లో నూతన చట్టానికి విధేయంగా ఉండేటట్టు అన్నటి నుంచి పన్నులను పెంచే అధికారం మునిసిపాలిటీలకు వస్తుంది. అప్పటికిదాకా పన్నులను పెంచరాదు.

పౌర సదుపాయాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయలేని స్థితిలో వుండటం దృష్ట్యా ఇకపై అదనపు పనులు చేయవలసినదిగా మునిసిపాలిటీలను కోరడం జరిగింది.

అవసరమైతే ఇకపైన పనులకు మునిసిపాలిటీలు కొత్తలంపకూడా వెళ్ళవచ్చు.

మునిసిపాలిటీల ఆదాయం పెంపొందించుకోవడానికి కొత్త మార్కెట్లు, షాపులు, స్టాల్స్ వంటివాటిని నిర్మించవచ్చు.

ఈ పనులకాలకు ప్రభుత్వ సహాయంకూడా వుంటుంది. ఆస్తి పన్నుకు ఎంబంధి ఇవ్వవలసిన నూటికి 45 పనులు మొత్తం మీద రూపొందించిన ఉమ్మడి నిధి నుంచి ప్రభుత్వ సహాయం వుంటుంది.

లాభదాయకమైన ఎత్తకాలకు, పౌరులకు మంచినీటి సరఫరా ఎత్తకాలకు మాత్రమే ఈ నిధిమంచి తగిన సహాయం వస్తుంది.

విజయవాడ, తెనాలి డ్రైనేజీ పథకాలు

కేవలం, విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు వంటి నగరాలలో మురుగునీటి పారుదల ఎత్తకాలు కష్టం కొరకవలన కొన్నిచోట్ల అవుతున్నాయి.

దాదాపు 31 మునిసిపాలిటీలలో నగరానికి మంచినీటి సరఫరా ఎత్తకాలు సక్రమంగా లేవు.

64 మునిసిపాలిటీల ఎన్నికలు

తర్వాత నెలలో 64 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగగలవు

పుష్కరాల దృష్ట్యా నాలుగు మునిసిపాలిటీల ఎన్నికలు వాయిదా పడినవి.



హైదరాబాద్‌లోని షికార్ కడ్‌లో "నెహ్రూ దినోత్సవం" సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ తుపాకి ప్రేల్చుతున్న దృశ్యం

కొందరు మంత్రుల అధికార దుర్వినియోగం

సయోధ్యవర్గం నాయకుని విమర్శ

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

శ్రీ జలగం వెంగళరావు జవాబు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 31 —

"కొందరు మంత్రులు చేస్తున్న అవకతవక దర్యలను వ్యతిరేకించడానికి, వాటిని నిరసించడానికి కారణం మేము కాంగ్రెసు పార్టీ ప్రయోజనాలు, లక్ష్యాలపట్ల ఉన్నతాదర్శ పూర్వక క్రమశిక్షణ విధేయతలతో వ్యవహరించడమే" అని ప్రముఖ సయోధ్య నాయకులు శ్రీ జలగం వెంగళరావు నేడు వివరించారు.

సయోధ్యనాయకులు జిల్లాలలో పర్యటించడం, కొందరు మంత్రులను విమర్శించడం పార్టీ క్రమశిక్షణకు అనుగుణంగా లేదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ఇటీవల చేసిన ప్రకటనకు శ్రీ జలగం వెంగళరావు జవాబు చెబుతూ, "అధికార పక్షమని పిలవబడే వర్గం (సత్యార్థి వర్గం) అధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సమాలోచనతో వ్యవహరించినట్లయితే నేను అభినందించి వుండేవాడిని" అని అన్నారు.

క్రమశిక్షణ, సత్యశీలతల బాధ్యత అధికారవర్గంపై అధికంగా వున్నవని, అయితే ఈ విషయంలో అధికారవర్గం ఎటి బాధ్యతాయుత పైఖరిని అవలంబించలేకపోవడం విచారకరమని వాస్తవంగా వారి పైఖరి అసమంజసంగా వుందని అన్నారు.

"శ్రీ కాకాని గైకొన్న పైఖరిలో కొత్త ఏమీలేదు. ఆయన చెబుతున్న సూత్రం సిద్ధాంతరీత్యా సమంజసమైనదిగా వుండవచ్చు. అయితే ఆచరణలో అ సూత్రం నని జేయలేదు. అని ఆయన అన్నారు.

రెండవ విషయం ఆ సూత్రాన్ని అందరికీ సమానంగా వర్తింపజేయకపోవడం అని శ్రీ వెంగళరావు వివరించారు.

"మంచి సూత్రం కూడా, ఆచరణలో ఆ సూత్రాన్ని చెప్పేవారు ఎవరికి ప్రదర్శించినప్పటికీ వైఫల్యానికి కిట్టి కోల్పోతుంది" అని ఆయన అన్నారు.

బ్రహ్మానందరెడ్డి పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సయోధ్య వర్గం హృదయపూర్వకంగా సహకరించిన విషయం శ్రీ కాకానికి తెలియకపోలేదని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసులో వర్గరాజకీయాలు చిత్తశుద్ధితో కృషి చేస్తారని, పార్టీని, ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోగలరని సయోధ్యవర్గం అభిప్రాయపడిందని శ్రీ వెంగళరావు అన్నారు.

అయితే, తదుపరి పరిణామాలలోకి అవి అడియాశలు చేశాయని ఆయన అన్నారు.

శ్రీ వెంగళరావు నేడు యిచ్చిన సుదీర్ఘ ప్రకటనలో ఇంకా ఈ క్రింది విషయాలను ప్రస్తావించారు:

"పార్టీలు సమైక్యాన్ని ప్రోత్సహించడానికి బదులు కొందరు మంత్రులు వ్యక్తిగత కక్షల సాధనకు పనిచేస్తున్నట్లుగా వ్యవహరించి ప్రత్యర్థి వర్గంపై ప్రచారం సాగిస్తున్నారు. వారి చిత్తశుద్ధిపట్ల విధేయతను వ్యక్తపరిచేస్తున్నారు. వారిపట్ల విచారణను ఎదుర్కొన్నారు.

ప్రత్యర్థులను సమూలంగా నాశనం చేయడం, తొలగించడం వారి లక్ష్యం. ఈ మంత్రులను దేశంలో విశ్వసనీయంగా పరిహరించేందుకు పదరిపట్టుగా వున్నదని. నెలకు దాదాపు 20 రోజులపాటు జిల్లాలలో పర్యటిస్తున్నారని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్ట పరిస్థితిని వారు దృష్టిలో వుంచుకొన్నట్టు కన్పించడంలేదని ఆయన అన్నారు.

రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడమే వారి పర్యటన ప్రధానోద్దేశమని ఆయన పేర్కొన్నారు. పరిపాలనా యంత్రాంగంలో అక్రమంగా జోక్యం కలుగజేసుకొంటూ, ప్రత్యర్థులపై పగ సాధించే వైఖరితో వ్యవహరిస్తున్నారు.

రాజధానిలో వున్న మిగిలిన పది రోజులలోను వివిధ రకాల అధికారులకు ఇబ్బందులు కలిగిస్తే, అక్రమ జరిపిలు చేయవలసిందని, చేసిన జరిపిలను అపుచేయవలసిందని. ఈ విధమైన అసమంజసమైన పనులలో నిమగ్నులవుతున్నారు.

తమ పాక్షిక ప్రయోజనాల పోషణకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. పార్టీలో కొందరు ప్రముఖులపై ఈ మంత్రులు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. (వార్త అసమగ్రం)

నదీప్రవాహంలో రైతుకుటుంబం దుర్మరణం

వాగపూర్, ఆగస్టు 31 — కోలారి నదీ ప్రవాహంలో మొన్న సాయంత్రం ఒక రైతు కుటుంబం మొత్తం కొట్టుకోపోయి దుర్మరణం తెలియవచ్చింది. రైతు, అతని భార్య, తల్లి, ముగ్గురూ నదీ జలాలకు అహుతయ్యారు.

విషాదభరితమైన ఈ సంఘటన ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో వున్న కాంప్టే సమీపంలో జరిగింది. పగల్లా తమ పొలంలో తన రైతు కుటుంబం పనిచేసి సాయంత్రానికి ఇంటికి తిరిగి వస్తుండగా వారు దుర్మరణానికి గురయ్యారు. నదిలో నీటి మట్టం క్రమేపీ హెచ్చుకుండడం చూచిన రైతు మొదట తన తల్లిని తీసుకుని నదినిదాటాడు. తరువాత తన భార్యనుకూడా నదిని దాటిస్తుండగా నదీ ప్రవాహంలో దంపతులిద్దరూ కొట్టుకొని పోయారు. కొడుకు కోడలు రక్షణకు వెళ్ళిన రైతు తల్లినికూడా ప్రవాహం బలి గొన్నది.

గ్రామాధికారులకు అదనపు వేతనాలు

చెల్లింపుకు రెవిన్యూ మంత్రి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31 — అదనపు భూమిపన్ను చట్టంక్రింద రైతులకు రిమాండ్ నోటీసు తయారు చేయడంలో గల అదనపు పనికి సంబంధించి గ్రామాధికారులకు అదనపు వేతనాన్ని చెల్లించడానికి రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు అంగీకరించారు

కేవలం, విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు వంటి నగరాలలో మురుగునీటి పారుదల ఎత్తకాలు కష్టం కొరకవలన జరుగుతున్నాయి.

పాకిస్తాన్‌కు ఫ్రాన్సు విమానాలు

న్యూఢిల్లీ ఆగస్టు 31 — ఫ్రాన్సు నుంచి అరియేట్టున మిరేజ్-III సూపర్ సానిక్ యుద్ధ విమానాలను కొనుగోలు జేయడానికి పాకిస్తాన్ యత్నిస్తున్నది.

కొద్ది విమానాలను కొనుగోలు చేయడానికి పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకొన్నదని, అవి విరివిగా లభ్యం కాకపోవడం కాని, వాటిధర ఎక్కువ కావడంగాని దానికి కారణమై వుండవచ్చునని ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ ముమ్మరంగా మరింతగా ఈ విమానాలను కొనుగోలు జేయవచ్చునని తెలుస్తున్నది.

ఢిల్లీలో, పరిసరాలలో 144వ సెక్షన్ విధింపు

కాశ్మీర్‌లో అందోళనకు సానుభూతిగా హర్తాళ్‌కు హిందూ సంఘర్ష్ సమితి పిలుపు

మతసామరస్యాన్ని కాపాడాలని రాజధాని పౌరులకు డాక్టర్ లోహియా ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 —

కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీ అంతటా నేటిమధ్యాహ్నం నుంచి 15 రోజుల వరకు 144వ సెక్షన్‌ను అమలుపరుస్తూ ప్రకటించారు.

నగరంలో అయిదుగురు వ్యక్తులు ఒక చోట గుమికూడడం, ఊరేగింపులు, బహిరంగ సభలు, ప్రదర్శనలు, ఆయుధాలు ధరించి తిరగడం, షాపులను బలవంతాన మూసివేయడం మొదలైన చర్యలన్నీ నిషేధించబడ్డాయి.

రేపు నగరంలో హర్తాళ్ జరపవలసిందిగా హిందూ సంఘర్ష్ సమితి పిలుపు నిచ్చింది. ప్రస్తుత పరిస్థితిని పురస్కరించుకొని ఈ చర్య తీసుకోబడినట్లు తెలుస్తున్నది.

డాక్టర్ లోహియా విజ్ఞప్తి

మతి సామరస్యాన్ని పాటించవలసిందిగా సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ లోహియా విన్న ఢిల్లీ పౌరులకు విజ్ఞప్తి చేశారు. మతోద్వేగాన్ని రగుల్కొల్పే హర్తాళ్‌లను కూడా చేయవద్దని ఆయన తన విజ్ఞప్తిలో కోరారు.

కాశ్మీర్‌లో నెలకొంటి ఆందోళనకు సానుభూతిగా ఢిల్లీ హర్తాళ్‌కు విజ్ఞప్తిచేయడంవల్ల అయిన ఆందోళన ప్రకటించారు. ముఖ్యంగా యువకులు ప్రశాంతంగా ఆలోచించి సద్యుగ్గైపైఖరిని అవలంబించవలసిందిగా ఆయన ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

మతోన్మాద ఆరోపణ

కాశ్మీర్ వల్లర్లకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్ విన్న ఇక్కడ ఆరోపించారు.

కాశ్మీర్ ముస్లింలను సంతృప్తిపరచడానికి కేంద్రం అత్యంత బలహీనమైన విధానాన్ని అవలంబించినట్టు అయన అన్నారు. ఈ విధానం విపరీత పరిణామాలకు దారితీసినట్టు అయన చెప్పారు.

ప్రస్తుతం కాశ్మీర్‌లో ఏర్పడిన విస్ఫోటక పరిస్థితి కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి సంబంధించి కేంద్రం అనుసరించుకున్న విధానాన్ని సమర్థించే పరిస్థితి ని కల్పించుకున్నదని ఆయన అన్నారు.

హిందూ సంఘర్ష సమితి విజ్ఞప్తి

కాశ్మీర్‌లో ఒక హిందూ బాలికను అపహరించి అమెను మతం మార్చుకునేట్టు చేసిన సంఘటనను పురస్కరించుకొని కాశ్మీర్ పండితులు చేస్తున్న ఆందోళన సందర్భంలో ఇక్కడ ఏర్పడిన హిందూ సంఘర్ష సమితి ఒక హెచ్చరిక చేస్తూ ఆ బాలికను తక్షణమే విడవాలైన ఆమె తల్లికి అప్పగించాలని కోరింది

కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితి

కాశ్మీర్‌లో విన్న ఎటి సంఘటనలు జరగలేదని తెలుస్తున్నది. అయితే ఇంకా ఉద్రిక్త వాతావరణం వున్నదృష్ట్యా కర్ఫ్యూను పొడిగించినట్టు తెలుస్తున్నది.

జోడ తెలిసిన ఇద్దరు హిందూ బాలికలు

ఇటీవల జమ్మూ రాష్ట్రంలో అపహరింపబడినట్టు చెప్పబడుతున్న ముగ్గురు హిందూ బాలికలలో ఇద్దరిని పోలీసులు కనుగొన్నారు

వీరిద్దరు దోడా జిల్లాకు చెందినట్టు దివిజనల్ కమిషనర్ శ్రీ శరత్ భూషణ్ చెప్పారు. ఊతంపూరు జిల్లా రైసీకి చెందిన మూడవ బాలిక కోసం పోలీసులు గాలించుతున్నారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ నందా కొద్ది రోజులలో కాశ్మీర్ సందర్శించుకొనగలరని తెలుస్తున్నది.

కాశ్మీర్‌లో మామూలు పరిస్థితులు పునరుద్ధరించడానికి త్వరలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కూడా ఆ రాష్ట్రాన్ని సందర్శించగలదని తెలుస్తున్నది.

హర్యానాలో వరద బీభత్సం

500 గ్రామాలమునుపు ఒక బాలుని మృతి

చండీగఢ్, ఆగస్టు 31 — రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురిసిన భీకర వర్షాల వల్ల వరదలు కాకిదిరిహరియానాలో గుర్గోన్ కర్నాల్, భివాని జిల్లాలలో వి సుమారు అయిదువందల గ్రామాలు గురయినట్టు విన్న ఇక్కడకు అధికార రీత్యా అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

జింద్ జిల్లాలో అనేక ఇళ్ళుకూలిపోయాయని, పలువురు వ్యక్తులు గాయపడగా ఒక బాలుడు మరణించాడని తెలుస్తున్నది. గుర్గోన్ జిల్లాలో 310 గ్రామాలలోని జనజీవనంలో పూర్తిగా భంగమైనవి.

కర్నాల్ జిల్లాలోని 112 గ్రామాలలో వరద కారణంగా గురయిన ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు

బీహార్‌లో గంగానది వరదలు

పాట్నా, ఆగస్టు 31 — గంగానది నీటి మట్టం ఉధృతంగా హెచ్చుతున్నందువల్ల పలు గ్రామాలు ముంపుకులోనయ్యాయి సుమారు లక్షమంది ప్రజలు ఈ వరదకాటికి గురయ్యారు.

55 గ్రామాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఆ గ్రామాలలో ప్రజలు ఇంటి కప్పులపైనను, చెట్లపైనను ఎక్కి ప్రాణాలను రక్షించుకొంటున్నారు. అనేక పశువులు ఈ వరదలలో కొట్టుకొనిపోయాయి

గండకీనది పొంగిదంవల్ల రహీంపూరి గ్రామంలోని మొత్తం జనాభాను ఖాళీచేయించారు. సాలిగ్రామ్ సమీపంలో నది కట్టకు గండ్లుపడి, మొత్తం గ్రామమంతా ఉడ్చుకుపోయింది

మద్రాసు రాష్ట్రంలోని పబ్లిక్ రంగం పరిశ్రమలలో కార్మిక శాసనాలను సమర్థంగా అమలుపరచే విషయంపై పరిశీలన జరపడానికి కమిటీని నియమించనున్నట్టు మంత్రి శ్రీ మాధవన్ సూచించారు.

ప్రాంతీయ భాషలలోకి శాసనాల అనువాదం

నిధుల కొరత వుండబోదని రాష్ట్రాల మంత్రుల సమావేశంలో మురార్జీ ఉద్ఘాటన

దేశ సమైక్యాన్ని పెంపొందించడానికి అవసరమని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 —

వివిధ కేంద్ర, రాష్ట్ర శాసనాలను ప్రాంతీయ భాషలలోకి, హిందీలోకి అనువాదం చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చగలమని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు రాష్ట్రాల న్యాయశాఖ మంత్రులకు హామీనిచ్చారు.

శ్రీ దేశాయ్ న్యాయశాఖ మంత్రుల రెండు రోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, దేశ సమైక్యాన్ని పెంపొందించడానికి ఏవిధ శాసనాలను ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయడం అత్యావశ్యకమన్నారు.

ఇటి ఉత్కృష్ట లక్ష్యాన్ని నెరవేర్చడానికి నిధుల కొరత వుండబోదని ఆయన ఉద్ఘాటించారు.

ప్రాంతీయ భాషలు మాత్రమే కాక వాటిలో ఒకటైన హిందీని కూడా పరిపుష్టి కావించినప్పటికీ దేశ సమైక్యానికి తంగం కలుగగలదన్న భయాందోళనలకు అవకాశం లేదని. అది దేశ సమైక్యాన్ని మరింత ఎక్కువ చేయడానికి దోహదకారి కాగలదని సదు సమర్థించగలమని ఉపప్రధాని నొక్కి వక్కాణించారు.

రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యవహారాలను ప్రాంతీయ భాషలలోనే నిర్వహించడం ఉత్తమమని. ఈ విషయంపై విన్నవి పాయాలు తెలపవలసి అయన హెచ్చరించారు.

ఒడిస్సాలో కల్లుగీత పన్నురు. 10లకు పెంపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31 — వచ్చే సంవత్సరం నుంచి కల్లుగీత పన్నును ఎకరూపాయలకు హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం కల్లుగీతపన్ను రు 8.70 పైసలు మాత్రమే.

అయితే కల్లుగీతపన్ను హెచ్చింపును గురించి ఆకస్మిక సమయంలో ఎవరికు తెలియజేయలేదని కల్లుగీత కంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో మద్యనిషేధం పూర్తిగా రద్దు

కొత్తగా ఆర్డినెన్స్

భోపాల్, ఆగస్టు 31 — విధానసభలో మద్యనిషేధాన్ని రద్దుచేస్తూ మధ్యప్రదేశ్ గవర్నరు విన్న ఆర్డినెన్స్ జారీచేశారు.

ఈ ఆర్డినెన్సు సెప్టెంబర్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

మహాకోశల్ ప్రాంతంలో మద్యనిషేధాన్ని ఇదివరకే రాష్ట్రప్రభుత్వం రద్దు చేసింది భోపాల్ ప్రాంతంలోనున్న పదిహేను జిల్లాలో మాత్రమే మద్యనిషేధం అమలులో వున్నది. ఈ ఆర్డినెన్స్‌తో అక్కడ కూడా మద్యనిషేధం రద్దు అయింది.

అమ్మకం పన్ను హెచ్చింపు

విశ్వాసపర వస్తువులపైనను అమ్మకం పన్నును ఒకటిమంచి అయిదు శాతంవరకు పెంచుతూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడొక ఆర్డినెన్సును జారీచేసింది

పౌర సమాచారం

సినిమానిసి (సైకిక సినిమా వారపత్రిక) సెప్టెంబరు 3 సంచిక విడుదలయింది.

ఇదేమిటి ? (హీరోల కథిక)

తెరమీద ముద్దులు — తారల పోటుగాలు

భానువారం — సినిమాకో కథ

ఇంకా ఇంకా ఇంకా బొమ్మలు

వంట పెట్టులో పట్టిన ఏర్పాటుకోసం

ఆగస్టు 27. సెప్టెంబరు 3 సంచిక కలిసివచ్చింది

దిన పత్రిక సైజు — 4 పేజీలు 15 పైసలు

వివరాలకు : మేనేజర్. సినిమానిసి
8 నాగార్జున నగర్. మద్రాసు.24

విదేశపు క్రైస్తవ మిషనరీలకు సంస్థితి

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — ఇండియాలో విదేశ క్రైస్తవ మిషనరీల కాల పరిమితిని పొడిగించరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ నిర్ణయం కారణంగా దాదాపు మూడు వేల విదేశపు మిషనరీలు ఇండియాను వదలి వెళ్ళవలసి వుంటుందని భావిస్తున్నారు. అమెరికా, బ్రిటన్ బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండు, జరుపనీ దేశాలకు చెందిన మిషనరీలు కూడా నిర్గమించవలసి రాగలదని చెబుతున్నారు.

ఒప్పందంలో కల్లుగీత పన్నురు. 10లకు పెంపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31 — వచ్చే సంవత్సరం నుంచి కల్లుగీత పన్నును ఎకరూపాయలకు హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం కల్లుగీతపన్ను రు 8.70 పైసలు మాత్రమే.

అయితే కల్లుగీతపన్ను హెచ్చింపును గురించి ఆకస్మిక సమయంలో ఎవరికు తెలియజేయలేదని కల్లుగీత కంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు, రాష్ట్రపతికి ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31 — నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావడానికి తగు ఎత్తుకుబడిని ఉపయోగించి, తద్వారా సాధ్యమైనంత త్వరలో అహోరంలో వ్యయం సమృద్ధి సాధనకు తోడ్పడాలని రెడ్డిసెక్టర్‌లో ప్రతిపక్ష నాయకులు విన్న రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

ఏ విధంగా చూచినా, చిన్నవి అయిన భద్రాచలంగిరి, హిందూపూర్ ప్రాజెక్టు వంటి వాటిని కేంద్రం స్వీకరించి, నాగార్జునసాగరమ రాష్ట్రం బాధ్యత త్రంచవలసివేయడం విచారించతగ్గ విషయమని రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండంలో వారు పేర్కొన్నారు.

"ఈ విషయంలో మాపట్ల కేంద్రం పరమ అల్లి పై జరిపి చూపుతున్నదని చెప్పడానికి చింతిస్తున్నాము" అని వారు అన్నారు.

1967 సెప్టెంబర్ 1 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ ద్వాదశి
ద్వాదశి: రా॥ 9.28 పునర్వసు: సా॥ 11.55
వర్జ్యం: రా॥ 7.58 నుంచి 9.28 వరకు

1967 సెప్టెంబర్ 2 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ త్రయోదశి
త్రయోదశి రా॥ 8.28 పుష్యమి: సా॥ 11.48
వర్జ్యం: రా॥ 11.19 నుంచి 1.58 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

తక్షణ కర్తవ్యం

ఉస్మానియా యూనివర్శిటీ మూత పడిపోగల

ప్రమాదం వున్నదా? వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డిగారు చేస్తున్న ఒక ప్రకటన ప్రకారం మరి ఆరు నెలలను మించి అది నడవక పోవచ్చు.

ఇంతే జరిగితే, అందుకు పూర్తి బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే కాగలదు. రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నియమించిన ఒక ప్రవీణుల సంఘం ఉస్మానియా యూనివర్శిటీని సమర్థంగా నిర్వహించడానికి సాలుకు మరి 35 లక్షల రూపాయలను దానికి మంజూరు చేయాలని సిఫారసు చేసింది. అయినా, 1966-67 లో ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కించలేదు; 1967-68 బడ్జెట్టులో ఇందుకోసం అది తగు యేర్పాటును చేయలేదు కూడా.

"ధనాభావం దృష్ట్యా ఏవో కొన్ని పథకాలను తగ్గించుకోవచ్చుగదా!" అని చెప్పడానికి మూడవ పంచవర్ష ప్రణాళికలో యూనివర్శిటీ విద్యకు సంబంధించిన పథకాల కింద ఉస్మానియా యూనివర్శిటీ తన రిజర్వు నిధుల నుంచి ఖర్చుపెటడంజరిగింది దానికి ప్రస్తుతం ముటవలసిన 75 లక్షలలో చాలా భాగం ఇది వరకే ఖర్చుచేయబడిన మొత్తానికి ముదరాగా రావలసినట్టిదే!

ఒక లక్ష, రెండు లక్షలుకాక, 75 లక్షల రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం తొక్కిపట్టిన కారణాన ఉస్మానియా యూనివర్శిటీ ఈ సరికే మూతపడవలసింది. కాని, వళ్లబిగితో ఇంతవరకు డాక్టర్ రెడ్డి దానికి ఏ విధంగానో ఆ ప్రమాదాన్ని తప్పిస్తూ వచ్చారు. ఈ పనిని మరెంతో కాలంపాటు సాగించలేమన్న నిరాశా నిస్పృహలు ప్రస్తుతం ఆయనకు కలుగుతున్నాయి.

పాత నిజాం నవాబు పుణ్యమా అని ఉస్మానియాకు మూడుకోట్ల రూపాయల ధర్మనిధి వున్నది దీనిలోనుంచి అసలును ఖర్చు పెట్టరాదన్న నియమం వున్నది; దీనిపై వచ్చే వడ్డీని మాత్రమే వాడుకోవాలి. ఆ వాడుకోవడమైనా, యూనివర్శిటీ దైనందిన వ్యవహారాల నిమిత్తం కాదు; పోస్టు గ్రాడ్యుయేట్ సైన్సు కోర్సుల నిర్వహణకు మాత్రమే! అయినా, కొంతకాలంగా ఈ నియమోల్లంఘనానికి సయితం సాహసించి, ధర్మనిధిపై వడ్డీని డాక్టర్ రెడ్డి యూనివర్శిటీ దైనందిన నిర్వహణకై వినియోగిస్తున్నారు. ఈ కారణాన పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు దెబ్బతినవలసిందే! అయితే, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌వారు వాటి విషయంలో పూర్తిగా అడుకొంటున్నందున, ఆ బెడద తప్పింది.

కాని, డాక్టర్ రెడ్డిగారు హెచ్చరిస్తున్నట్టు, దినదినగండాలతో ఉస్మానియా యూనివర్శిటీ మరెంతో కాలం మనలేదు. రాష్ట్ర ప్రభుత్వం సూచన ప్రకారం విద్యార్థులు చెల్లించవలసిన జీతాలను పెంచడం జరిగింది. కాని, దానివల్ల లభించగల అదనపు ఆదాయం నామమాత్రమే.

పైగా, నిపుణుల సంఘం సిఫారసు చేసిన గ్రాంటులను మంజూరు చేయలేదు సరిగదా, యూనివర్శిటీలోని అధ్యాపకులకు, తక్కిన సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం రేట్ల ప్రకారం కరువుభత్యం చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వమివ్వవలసిన పదిలక్షల రూపాయలనైనా అదియివ్వలేదు. ఇందువల్ల మూడవతరగతి, నాల్గవ తరగతి సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం కరువుభత్యం రేట్లలో సగం మాత్రం చెల్లించవలసి వస్తున్నది; తక్కిన తరగతులవారు దానికైనా నోచుకొనడం లేదు.

ఈ విషయాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనివి కావు. ఎప్పటికప్పుడు యూనివర్శిటీ తరపున వైస్ ఛాన్సలర్, సిండికేట్ సభ్యులు ముఖ్యమంత్రి వద్దకు రాయబారాలు నడుపుతున్నారు; సాధకబాధకాలను నివేదిస్తున్నారు. అయినా, ఆయన చేసింది క్రితం నెలలో ఒక 19 లక్షల రూపాయల గ్రాంటును మాత్రం విడుదల చేయడం!

ముఖ్యమంత్రి వివరిస్తున్నట్టు, రాష్ట్ర ప్రభుత్వమే ప్రస్తుతం ఆర్థికపు చిక్కులలో వున్నమాట నిజమే! కాని, ఆ కారణాన తక్కిన ఖర్చులు ఆగుతున్నాయా? ఆగితే, ఏ పాటిగా? తక్కిన ఖర్చుల కోసం ఏదో ఒకదారి వెతకుతున్నప్పుడు, ఉస్మానియా విషయంలో మాత్రమే ఎందుకు వెతకలేరు?

కష్టంతోనో కార్పణ్యంతోనో ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్శిటీని చిన్నచూపు చూస్తున్నారని మేము ఆరోపించబోవడం లేదు. ఆయన దృష్టి అంత సంకుచితమైంది కాదనే మేము నమ్ముతున్నాము. కాని, వైస్ ఛాన్సలర్ పదవిని డాక్టర్ రెడ్డి కొనసాగించడం విషయమై వచ్చిన వివాదం తర్వాత ఉస్మానియాకు న్యాయంగా చేయవలసిన సహాయాన్ని చేయకపోతే, ముఖ్యమంత్రి ఉద్దేశాలను లోకం అపార్థం చేసుకొనదా? కనీసం ఈ విషయాన్ని దృష్టిలో పెటుకొని, తన ప్రభుత్వం సాధకబాధకాలు ఎట్టివైనా, ఉస్మానియాకు చెల్లించవలసిన గ్రాంటులను ఆయన పూర్తిగా విడుదలచేసి వుండవలసింది కాదా?

యూనివర్శిటీ మూత పడితే, డాక్టర్ రెడ్డికి రాగల నష్టం లేదు; అపఖ్యాతి సయితం లేదు. ఉత్తమ శ్రేణికి చెందిన విద్యావేత్తగా, సమర్థుడైన పరిపాలకుడుగా ఈ సరికే ఆయన పేరు పొందారు. ఆదిలో ఆయన నియామకాన్ని వ్యతిరేకించిన తెలంగాణావారే ప్రస్తుతం ఆయనను ఎంతగానో ప్రేమిస్తున్నారు. గౌరవిస్తున్నారు మధ్యలో ఆయన తొలగింపు ప్రయత్నాన్ని తీవ్రంగా నిరసించింది కూడా వారే!

పరిపూర్ణమైన, సార్థకమైన జీవితాన్ని గడపిన డాక్టర్ రెడ్డి మరి విశ్రాంతి పుచ్చుకొనడానికి అర్హతను సంపాదించుకున్నారు. అయినా, ఉస్మానియా విషయమై ఆయన తాపత్రయానికి మూలం సర్వతోముఖంగా అభివృద్ధి చెంది, ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పిన ఆ విశ్వవిద్యాలయం మరి పది కాలాలపాటు మూడు పువ్వులు, ఆరు కాయలుగా శోభించాలనే! ఇందుకు భిన్నంగా జరిగితే, నష్టపడేది తెలంగాణా ప్రాంతం; కేవలం తెలంగాణా ప్రాంతమైనా కాదు; మొత్తం ఆంధ్ర దేశమే!

ఇంతవరకు ఏమి జరిగినా, కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియాకు చెల్లించవలసిన గ్రాంటులను పూర్తిగా చెల్లించాలి; తలుపులను మూసివేయవలసిన దుస్థితినుంచి దాన్ని తప్పించాలి; దాని పట్ల న్యాయంగానే కాక, ఉదారంగా ప్రవర్తించాలి.

అరబ్ శిఖరాగ్ర సభ

అరబ్ నాయకులలో నాసర్ "ఆదురుపిండం" అని కొందరు పెర్కొనడం కద్దు కాని, నిజానికి తక్కిన అరబ్ నాయకులతో పోల్చినప్పుడు ఆయన ఎంతో సరసుడు, సౌమ్యుడు, శాంతస్వభావుడు. సామరస్యాభిలాషి.

ఎప్పటికప్పుడు నాసర్ కళ్ళెం విగించబట్టి సరిపోయింది కాని, లేకపోతే ఈ సరికి ఇజ్రాయెల్‌పై అరబ్ దేశాలు మూడుసార్లు కాక, ముప్పైసార్లు దండయాత్ర చేసివుండేవి; అవి ముప్పైసార్లు మట్టికరచి వుండేవి కూడా!

ఇటీవల ఇజ్రాయెల్‌తో యుద్ధం కూడా నాసర్ అభిలాషకు భిన్నంగా ప్రారంభమైనట్టిదే. ఈజిప్టుకాక, సిరియా అప్పటిలో కయ్యానికి కాలుదువ్వింది. కాని, తీరా పోరు ప్రారంభమైన తర్వాత దానిలో అది ఈజిప్టును ముందుకు త్రోసి, తాను వెనుక నిలిచింది.

ఇజ్రాయెల్ పట్ల ఎంతటి తీవ్ర విద్వేషాన్ని ప్రకటిస్తే, అంతగా అరబ్ ప్రపంచ నాయకత్వం సిద్ధిస్తుందని కాబోలు, సిరియా నాయకులు తిరిగి ఇజ్రాయెల్‌పై యుద్ధం ప్రారంభించాలన్న హెచ్చరికలు చేస్తున్నారు. ఈ విషయంలో వారిని అల్జీరియా నాయకులు మించుతున్నారు

ఈ తొందరపాటును అరికట్టవలెనన్న తాపత్రయంతోనే అరబ్ రాజ్యాధినేతలకు వ్రస్తుతానికి సంయమనం ముఖ్యావసరమని టిటో ద్వారా నాసర్ చెప్పించడం జరిగింది. అయినా, ఖార్టూమ్‌లో ప్రారంభమైన అరబ్ శిఖరాగ్ర సభలో సిరియా, అల్జీరియాలు వెంటనే ఇజ్రాయెల్‌పై తీవ్ర చర్యలను గైకొనాలని వాదించాయి. ఇంతేకాదు, ఈ విషయంలో తనమాట చెల్లదన్న సంకోచంతో సిరియా ప్రతినిధివర్గం హాజరైనా కాలేదు.

ఈ మధ్యనే తనను ఒకసారి అగ్నిగుండంలోకి లాగిన సిరియా ఎంత అలిగినా, చెలిగినా, నాసర్ ప్రస్తుతం దూరదృష్టిని, రాజకీయ దక్షతను ప్రదర్శించాలి.

కామరాజ్, మురార్జీలమధ్య సన్నిహితత్వం: నానాటికి పెరుగుతున్న చవన్ ప్రాబల్యం

శ్రీమతి ఇందిరాగాంధీ తన స్థానాన్ని నిలుపుకొనడానికి ఏకాకిగానే పోరాడవలసి వచ్చేటట్టున్నది. ఢిల్లీలో రాజకీయ పరిస్థితి త్వరితత్వంగా మారిపోతున్నది. విశ్వాసాలు, ఎదేయులు క్షణక్షణానికి మారిపోతున్నాయి. ద్వంద్వప్రాయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తెరవెనుక నాటకాలు బాగా జరుగుతున్నాయి. కాంగ్రెసులో కలకలిక్షణ. సౌమ్యత పూర్తిగా నశించిపోతున్నాయి.

కాంగ్రెసు అనుపాయాలు పూర్తిగా తెలిసిన ఒక రాజకీయ పరిశీలకుడు నాతో ఇలా అన్నాడు:

"కాంగ్రెసు ఎదిస్థితి గురించి సంవత్సరాలుగా ఇలా ఎన్నడూ లేదు. నెహ్రూ హయాంలో కూడా అస్థిరత్వం, ప్రమాణాల ఎతనం, విధేయాత్మకత లేకపోవడం మనం చూశాం. కాని, నేటి పరిస్థితి పూర్తిగా అధ్వాన్నమైనది. ఈ పరిణామాలలో ఎవి జరిగినా ఆశ్చర్యపడనక్కరలేదు.

శ్రీమతి గాంధీకి వచ్చిన చిక్కు ఎక్కడంటే, పార్టీలోని ప్రముఖుల మధ్య స్పర్థలు, అధికారానికై వారి మధ్య పోటులాట అధికమైనాయి. అయితే, అవకాశం లభించినప్పుడెల్లా విటిని అమె ఖండిస్తున్నదనుకోండి. వచ్చేఏడినెలలలో తనకు, అధికారపక్షానికి కిష్టంగా వుండగలదని శ్రీమతి గాంధీ గ్రహించింది. పార్టీలో కొన్ని బలీయమైనశక్తులు అమె విధానాలు, ఎద్దతులపట్ల అసంతృప్తిని ప్రకటిస్తున్నాయి.

సొంత పార్టీకలోని, కంపెనీలోకాని ఎవరైనా ఎదురు తిరిగితే, "మీరు నాథావాలను కాదంటే, నేను రాజీనామా చేస్తా"నని బెదిరించడం తక్కిని మందు కాగలదన్న ప్రొఫెసరి పార్టీ పన్ మాత్రిని శ్రీమతి ఇందిర తక్కగా పాటిస్తున్నట్టు కనిపిస్తున్నది. అమె కూడా అప్పుడప్పుడు అలాగే బెదిరిస్తున్నది అయితే. ఈ బెదిరింపులను కూడా జాగ్రత్తగా, సమయాన్ని చూసి ఉపయోగించాలి. కాని, రాజధానిలోని రాజకీయ వర్గాలను కలవర పరుస్తున్న సమస్య ఏమంటే, పరిపక్వత, నాయకత్వం లేకపోవడం. ప్రభుత్వవిధానాల నిర్ణయంలో దృఢ సంకల్పం లేకపోవడం ఇటీవల ఈ ధోరణి ప్రత్యేకంగా కానవచ్చింది. ప్రధాని ఇలాంటి అరువణలను ఎంత ఆగ్రహంతో త్రోసిపుచ్చినా, వాటిని మార్చడం ఎల్లకాలం కాదు.

ఇప్పటి పరిస్థితికి మూలకారణ మేమంటే ప్రధానిని సమర్థించడానికిగాని, అమెను పదచ్యుతం చేయడానికిగాని సువ్యవస్థితమైన "సిండికేట్" అనేది ఇప్పుడు లేదు. పార్టీలో అధికారంకోసమే ప్రతివ్యక్తి పోరాడుతున్నారు. అందుకోసమే అందరు సరికీస్తున్నారు అని పార్టీకి చెందిన ఒకవ్యక్తి అన్నాడు. పార్టీని పట్టుకోవడంద్వారా అధికారాన్ని

శ్రీ

ప్రకాశ్‌చంద్ర

తైవసం చేసుకోవాలని ప్రతివ్యక్తి చూస్తున్నా" డని ఆయన చెప్పాడు.

ఉపప్రధాని మురార్జీదేశాయ్, కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌ల మధ్య నానాటికి సన్నిహితత్వం పెరుగుతున్నదన్న వార్తలు నిజమైతే, ఆ పరిస్థితి ప్రధానికి ప్రమాదకరం కావచ్చు.

నిజం చెప్పాలంటే ఇటీవల ప్రధాని ఇందిర చిక్కులకు ఎదుర్కొన్నప్పుడు అమెకు శ్రీ దేశాయ్ అనేకవిధాల సహాయం చేశారు కాబటి. ప్రధానిపట్ల మురార్జీ పరిపక్వతతో శత్రుత్వం కలిగించడానికి వీలు లేదు. కాంగ్రెస్ పార్టీ అయినను ప్రధానికి వ్యతిరేకంగా ఒత్తిడిచేయవచ్చు. పైగా, పార్టీలోని మురార్జీ అనుకూల శక్తుల ఒత్తిడి అధికమౌతున్నది

కొందరు మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులతో కలసి హోంమంత్రి శ్రీ చవాన్ పార్టీనుంచి వైదొలగాలరని ఆమధ్య ఒక మహారాష్ట్ర దినపత్రికలో వచ్చిన వార్త ఢిల్లీలో అందరికి ఆశ్చర్యం, ఆందోళన కలిగించింది. అయితే ఆ వార్తను ఖండిస్తూ శ్రీ చవాన్ ఒక ప్రకటన చేశారనుకోండి. తమాషా ఏమంటే, అయిన ప్రకటనను కొట్టివ్రతిరస్కరించడం లేదు. హోం మంత్రివంటి సీనియర్ ప్రభుత్వ పక్షపు పార్టీ నుంచి వైదొలగడంటే సమ్మదం కష్టమే. అంత ఉన్నతస్థానంలో వున్న వ్యక్తి పార్టీ సిరాయింపుకురిపోతే, ప్రతిపక్షాలకు సంతోషం కలగవచ్చు కాని, అ సంతోషం ఎంతో కాలం నిలవదు. ఎందువల్లనంటే, అలాంటి పని జరిగితే అప్పుడు పార్లమెంటును రద్దుచేసి కొత్త ఎన్నికలను జరపవలసి దిగా రాష్ట్రపతిని కోరడానికి ప్రధానికి హక్కువుంది అలాంటి పరిస్థితిలో ప్రతిపక్షాలన్నీ కలసి ఒకే కార్యక్రమంతో కాంగ్రెసుపై పోరాడడానికి వీలుండదు. ఎందువల్లనంటే దీని మధ్య అంగీకృతమైన కార్యక్రమమంటూలేదు. ఈ విషయాన్ని డాక్టర్ లోహియా సమర్థంగా అంగీకరిస్తాడు.

అయినా, శ్రీ చవాన్ ప్రముఖ స్థానంలో వున్నాడు. కాంగ్రెసులోని ఇప్పటి గందరగోళపు పరిస్థితి సమసిపోతే, ఆయన ఆ వ్యక్తులో ప్రముఖ పాత్రను నిర్వహించవచ్చు.

ఈ అసిర వాతావరణానికి తోడు అధికార వరం మందకొడితనం. ఏ పని చేసినా సంతృప్తిపైన పరిణామాలు లభించడంలేదు మొదలైన సమస్యలను అధికార పక్షం ఎదుర్కొంటున్నది. బ్రాంతుల జాతీయకరణ సమస్యను ప్రవీణుల సమస్య మొదలైనవి కూడా అధికార పక్షానికి సహాయకరంగా లేవు.

ఈ కోణాలను కోరే వారు దేశంలోని భౌతిక రాజకీయ పరిణామాలను గురించి ఆలోచించడంలేదు. మాజీ సంస్థానాధీశులను ప్రభావంతో కలకాలం మేపడం సముచితం కాదని అంగీకరించినప్పటికీ వారికి ప్రివిపర్సును రద్దు చేయడంవల్ల అంతర్జాతీయంగా మనదేశ ప్రతిష్ఠకు దెబ్బతగులుతుందేమోనన్న విషయాన్ని ఆలోచించాలి.

ఇదంతా చూస్తుంటే, దేశంలో సుస్థిర వాతావరణం పూర్తిగా సన్నగిల్లిపోతున్నదని, మనదేశం జనరల్ డిగోల్ పరిపాలనకు ముందు ఫ్రాన్సువున్న పరిస్థితిలో వున్నదని ఢిల్లీలోని పరిశీలకులు కులు భావించడంలో ఆశ్చర్యమేమున్నది?

నాథులా కనుమలో చైనీయుల ఆగడాలు

నాథులా కనుమ మూలంగా పూర్వం సిక్కిం-టిబెట్ మధ్య వాణిజ్యాభివృద్ధికి దోహదం కలిగింది. పూర్వం ఈ కనుమ గుండా వాణిజ్యపు సరుకులు రవాణా అవుతూండేవి ఇప్పటి పరిస్థితివేరు. దాదాపు సంవత్సరంనుంచి భారత, చైనా సైనికులు ఇక్కడ ఇరువైపుల ఒక కొకరు ఎదురు బదురుగా నిలిచి సర్వ సన్నద్ధులై ఉన్నారు. చైనావారి మూలంగా ఇప్పట్లో పెద్ద ప్రమాదం ఏదీ

బెంగాల్‌లో అల్లర్లు

నడియాజిల్లా కాంగ్రెసు కార్యాలయానికి నిప్పు

అడ్డువచ్చిన అగ్నిమాపక దళాలపై విద్యార్థుల గుంపు రాళ్లవర్షం

కృష్ణాగర్, ఆగస్టు 31—

సుమారు 500 మంది ఉద్రిక్తులైన విద్యార్థులు నిన్నమధ్యాహ్నం నడియా జిల్లా కాంగ్రెసు కమిటి ఆఫీసుకు నిప్పుపెట్టారు.

ఈ విద్యార్థులలో అధిక భాగం న్యూఇండియా విద్యార్థులు శక్తినగర్ గణ కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ రామ ప్రసన్న విశ్వాస్‌ను కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలు మొన్న రాత్రి హత్య చేశారన్న ఆరోపణపై విద్యార్థులు ఈ కర్యకు పాల్పడినట్టు తెలుస్తున్నది

యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షరంలో గణ కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది.

అగ్నిమాపక దళాలవారు వెంటనే మంటలను అర్పడానికి ప్రయత్నించారు అయితే విద్యార్థులగుంపు అగ్నిమాపకదళంపై రాళ్ళు రువ్వి అంతరాయం కలిగించారు

— ఈ సంఘటనలో అగ్నిమాపకదళానికి చెందిన అడుగుడు గాయపడ్డారు. రాళ్ళ దెబ్బలకు గురైన ఒక అగ్నిమాపక యంత్రం ధ్వంసమయింది.

ఒక పెట్రోలు బంకుపై విద్యార్థుల గుంపు దాడిచేయడంతో పరిస్థితి మరింతగా విషమించింది. పెట్రోలు బంకును లూటీ చేసి, ఆ పెట్రోలు డబ్బాలతో గుంపు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో దికి వెళ్ళిన దని నాడియా జిల్లా పోలీసు సూపరింటెండెంటు తెలియజేశారు.

కృష్ణాగర్ రైల్వే స్టేషన్ సమీపంలో వున్న నీటి హోటల్‌కు గుంపు నిప్పుపెట్టడానికి ప్రయత్నించగా పోలీసులు సకాలంలో వచ్చి ఆ ప్రయత్నాన్ని నివారించారు.

తరువాత విద్యార్థుల గుంపు శక్తినగర్‌లోని కాంగ్రెసు ఆఫీసుకు వెళ్ళి దానికి నిప్పు పెట్టింది.

ఆఫీసులోని ఫర్నిచర్‌ను పూర్తిగా ధ్వంసం చేసింది.

సాయంత్రం అయిదున్నరగంటలకు కొతా లేముందు ఉద్రిక్తమైన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు ఈ సంఘటనలో గాయపడిన ఎనిమిది మందిని అరెస్టుచేశారు

ప్రస్తుతం పరిస్థితి ఉద్రిక్తంగా వున్నందున దుకాణాలన్నింటినీ మూసివేశారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ

అశోక మెహతా కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 30—

అస్సాంలో కొండల జిల్లాలతోను, మిగతా ప్రాంతాలతోను ప్రాంతీయ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను అశోక్ మెహతా కమిటీ తిరస్కరించింది

కొండల జిల్లాలకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కూడా అనుకూలమైన ఏర్పాటుకాదనే నిర్ణయానికి కమిటీ వచ్చింది.

అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకాని, పటాస్కరీ కమిటీ నివేదికకాని పేర్కొన్న దానికంటే అధికమైన స్వతంత్ర ప్రతిపత్తిని కొండజిల్లాలకు ఇవ్వడానికి వీలుకల్పించే ఒక కొత్త పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని మెహతా కమిటీ నివేదిక సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది

అస్సాం పునర్వ్యవస్థీకరణ పథకంపై అశోక మెహతా కమిటీ పత్యులు నేడు సదయం లాంఛనంగా సమావేశమైనారు

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో నివేదికపై పశ్నలు సంతకాలు చేశారు. ఈ నివేదికను కేంద్ర హోం మంత్రి శ్రీ దాన సమర్పిస్తారు

కమిటీ ప్రతిపాదించిన పథకం ప్రకారం, కొండల జిల్లాలో ప్రతి జిల్లాకు ప్రతి ఎథుల కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేయవలసి వుంటుంది. ఈ కౌన్సిల్స్‌లో ఒక చీఫ్ కౌన్సిలర్, కౌన్సిలర్స్ వుంటారు. ఈ కౌన్సిల్స్‌కు కొన్ని అంశాలను అప్పచెప్పవలసి వుంటుంది. ఈ కౌన్సిల్స్‌కు పరిపాలన నిర్వహణాధికారాలేకాక, శాసన నిర్మాణాధికారాలు కూడా వుంటాయి.

ఒక జిల్లాకు సంబంధించిన శాసన మేదైనా వుంటే గవర్నర్ అస్సాం ముఖ్యమంత్రినే కాక, చీఫ్ కౌన్సిలర్‌ను కూడా సంప్రతిస్తారు.

కౌన్సిల్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీలభిస్తే పొరుగు జిల్లాతో విలీనమయ్యే అధికారం జిల్లాకు ఇవ్వవచ్చునని నివేదిక సిఫార్సు చేసింది.

ఆగస్టునుంచి కరవుభత్యం

ఉద్యోగుల కార్యాచరణ సంఘం అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 30—

కరవు భత్యం బకాయిని సెప్టెంబర్‌నుంచి గాక ఆగస్టు నుంచి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం నేడు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖకు తెలియజేసింది.

సెప్టెంబర్ నుంచి సగదు రూపంలో చెల్లించడానికి ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నిన్న అంగీకరించాడు.

ఆగస్టు నుంచి కరవుభత్యం చెల్లింపుకు శ్రీ దేశాయ్ నిన్న విరాకరించడంతో ఈ సమస్యపై ఒప్పందం కుదరలేదు.

1968 మార్చి అనంతరం ధరల పెరుగుదల మేరకు కరవుభత్యం హెచ్చించాలని కోరే హక్కును కేంద్ర ప్రభుత్వోద్యోగులు కోరారు.

ఇద్దరు రాష్ట్ర ఉన్నత పోలీసు అధికారులపై దర్యాప్తు

మరొక రెండు నెలలు పట్టవచ్చునట

హైదరాబాద్, ఆగస్టు 30 — మాజీ పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ నందియార్ మాజీ పోలీసు కమిషనర్ శ్రీ ప్రహ్లాద సింగ్‌లపైన మాత్రమే కేంద్ర నేర పరిశోధక శాఖవారు దర్యాప్తు జరుపుతున్నట్టు తెలియవచ్చింది. వారికి సంబంధించిన ఆస్తి పాస్తుల విషయం దర్యాప్తులో వున్నది.

ధార్మికిటీ దాఖలు చేయడానికి అవసరమైన సమాచారం సేకరణకు మరొక రెండు నెలలు పట్టవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ వి. గోపాలకృష్ణ ఇంటిని నిన్న సోదా చేయలేదని కేంద్ర నేర పరిశోధక శాఖ ఉద్యోగులు ఆయన నివాస గృహాన్ని సందర్శించారని భూమి క్రయ విక్రయాలకు సంబంధించిన పత్రాల పేరణ కోసం వెళ్ళినట్టు తెలుస్తున్నది.

మహారాష్ట్రలో 1966 లో నేరాల సంఖ్య పెరిగినట్టు ఆగస్టు 23 వ తేదీన పోలీసు ఉన్నతాధికారి సమర్పించిన నివేదికలో వెల్లడైంది.

మార్కెట్‌లో అపరాల కొనుగోలు

ఆహార వాణిజ్య సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సూచన

హైదరాబాద్, ఆగస్టు 30 — ధాన్యసేకరణ కొత్త పథకంలో 75శాతం ఉత్పత్తిని స్వేచ్ఛగా అమ్ముకొనడానికి అనుమతించాలని ఉద్దేశించినట్టు రెవిన్యూమంత్రి శ్రీ వి. బి రాజు వెలడించారు.

అంతేగాక, అమ్మకంచేసిన ధాన్యంపై రైతులకు ఎరువులకోసం కూపన్లు ఇవ్వాలని యోచిస్తున్నట్టుచెప్పారు.

ఆహార వాణిజ్య సంస్థ దీపోల ద్వారా ఎరువులను సంపిణీ చేస్తుంది. నిత్యావసర వస్తువులను కూడా ఈ సంస్థ ద్వారా సంపిణీ చేస్తారు.

నిత్యావసర వస్తువుల వ్యాపారాన్ని చేపట్టడం ద్వారా ఆహార వాణిజ్య సంస్థ నష్టాలను పూరించుకొనగలదని భావించడం జరిగింది.

గత సంవత్సరం నవంబరునుంచి ఆగస్టు 23 వ తేదీ వరకు ప్రభుత్వం రాష్ట్రంలో 570, 455 టన్నుల బియ్యాన్ని సేకరించినట్టు దీనిలో 2 93, 394 టన్నులు శేరకు ఎగుమతి చేసినట్టు శ్రీ రాజు చెప్పారు.

కొత్త పంటలు వచ్చేవరకి కేరళ ఎగుమతులు మూడు లక్షల టన్నులకు చేరవచ్చునని ఆయన అన్నారు.

మార్కెటులో పెద్ద మొత్తంలో పెసలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆహార వాణిజ్య సంస్థను ఆదేశించింది.

రాష్ట్రంలో ధాన్యం రవాణాపై ఆంక్షల తొలగింపు

రాష్ట్రంలో ఆహార ధాన్యాల రవాణాపై వున్న ప్రస్తుత ఆంక్షలను త్వరలో తొలగించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది

కేరళలో "రెడ్‌గార్డ్స్" ప్రత్యక్షం

అలెప్పి, ఆగస్టు 30 — కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూ దిపాద్‌ను విమర్శిస్తూ "కేరళ రెడ్‌గార్డ్స్" పేరిట ఇక్కడ కరపత్రాలు పంచబడినవి.

మార్క్సిజం పథంలో శ్రీ నంబూదిపాద్ కృషి చేయడంలేదని ఆ కరపత్రాలలో విమర్శించడం జరిగింది.

టెక్స్‌టైల్ మిల్లులపై ఆంక్షి తొలగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 30— టెక్స్‌టైల్ పరిశ్రమలో నెలకు రెండు రోజులు పెలవు యివ్వాలని విధించిన ఆంక్షను ప్రభుత్వం సెప్టెంబర్ ఒకటవ తేదీనుంచి రద్దు చేసింది

ప్రతి కొరత దృష్ట్యా ఇంతకు పూర్వం ఈ ఆంక్షను విధించడం జరిగింది

ఆంధ్రలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

ఇతర రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలు సుముఖంగావున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగలదని ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30—

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను స్థాపించవలసిందిగా తాను పారిశ్రామిక వేత్తలకు చేసిన విజ్ఞప్తి ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇచ్చినదని బొంబాయినుంచి నేటి రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్రం అభివృద్ధికి పెట్టుబడులు పెట్టవలసిందిగా తాను చేసిన విజ్ఞప్తి కూడా ప్రోత్సాహకరమైన ఫలితాలనే ఇచ్చిందని ఆయన అన్నారు.

రిజర్వ్‌బ్యాంకి అధికారులతోను, పారిశ్రామికవేత్తలతోను నిన్న ముఖ్యమంత్రి సమావేశాలు జరిపారు

ముఖ్యమంత్రితో కూడా వెళ్ళిన సహకార శాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, రిజర్వ్‌బ్యాంకి సెంట్రల్ బ్యాంకు చెల్లించవలసిన ఓవర్ డ్యూస్ విషయమై తాను రిజర్వ్‌బ్యాంకితో చర్చలు జరిపానని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా 25 శాతం మేరకు ఋణ సహాయం చేయాలని "అగ్రికల్చరల్ రీ ఫైనాన్స్ కార్పొరేషన్"కు మాదించినదని, కాని ఆర్థిక క్లిష్ట దృష్ట్యా ఇది రెండేళ్ళవరకు సాధ్యం కాదని అన్నారు.

చేరకు ఉత్పత్తిదారులకు ఋణ సౌకర్యాలను కల్పించే కమిత్తం సహకార చక్కెర ఫ్యాక్టరీలకు కావలసినంత ఆర్థిక సహాయాన్ని సమకూర్చే విషయం గురించి కూడా రిజర్వ్ బ్యాంకితో శ్రీ విజయ భాస్కరరెడ్డి చర్చలు జరిపారు.

రసాయనిక ఎరువులను నేరుగా చక్కెర ఫ్యాక్టరీలకు సరఫరా చేయాలని, అప్పుడు ఈ ఫ్యాక్టరీలు రసాయనిక ఎరువులను చెరకు ఉత్పత్తిదారులకు సరఫరా చేయగలవని సూచించడం జరిగినదని, ఈ సూచనను గురించి రిజర్వ్ బ్యాంకి పరిశీలించవలదని శ్రీ విజయ భాస్కరరెడ్డి చెప్పారు.

కాంగ్రెసు కార్యవర్గం సమావేశానికి హాజరయ్యే కమిత్తం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు ఢిల్లీ వెళుతున్నారు.

కృష్ణా-గోదావరి జలాల వివాదం

పరిష్కారం కాగలదని ముఖ్యమంత్రి ఆశాభావం

బొంబాయి ఆగస్టు 30— అటి, పక్కన వారు వాస్తవిక దృక్పథంతో వ్యవహరిస్తే కృష్ణా-గోదావరి జలాల వివాదం పరిష్కరింపబడగలదనే తాను ఆశిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రుల సమావేశంలో కృష్ణా-గోదావరి నదీజలాల వివాదం పరిష్కారం కాగలదని మీరు ఆశిస్తున్నారా? అన్న ఒక విలేకరి ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విధంగా జవాబిచ్చారు.

ఈ సమావేశం తేదీని ఇంకా నిర్ణయించలేదు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తాను ఈ ఉదయం 45 నిమిషాల సేపు జరిపిన చర్చలలో నదీజలాల వివాదం ప్రస్తావన రాలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

హైదరాబాద్‌కు వయనపై వెళ్ళేముందు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విధంగా చెప్పారు.

మొన్నటి వరకు న్యూఢిల్లీలోని సెంట్రల్ దౌత్యకార్యాలయంలో కౌన్సిలర్‌గా ఎనిచేసిన ఉదయ్ దేవ్‌ఘట్ విదేశాంగ శాఖలో దౌత్య మర్యాదల ప్రధానాధికారిగా నియమితులైనట్టు ఇక్కడి వార్త.

బీహార్, యు.పి., పంజాబ్ హరియానాలలో అస్థిరత

మిశ్రమ ప్రభుత్వాలలో చేరడంపట్ల కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 30 — బీహార్‌లోని తాజా పరిణామాలవల్ల కాంగ్రెసేతర ప్రభుత్వాలు పున్న ఎంబడ్, హరియానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో రాజకీయ రంగంలో అస్థిర వాతావరణం ఏర్పడింది.

యునైటెడ్ ఫ్రంట్ నుంచి విడిపోయిన శ్రీ బి ఏ మండల్ కోషిక్ కాంగ్రెసు మిశ్రమపక్షం నాయకుడుగా ఎన్నిక కావడంలో ఈ సంఘటన ప్రభావంపై మూడు రాష్ట్రాలపైన గణనీయంగా ప్రసరించింది.

మహామాయా మంత్రివర్గం పతనమే బీహార్‌లోని తాజా పరిణామాల లక్ష్యం. ఈ తాజా పరిణామాలను గురించి వచ్చే శుక్రవారంనాడు సమావేశమయ్యే కాంగ్రెసు కార్యవర్గం చర్చించగలదు. మరే ఇతర పార్టీతోనైనా బీహార్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ పొత్తు కలపడాన్ని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం వ్యతిరేకించగలదని తెలుస్తున్నది.

కాంగ్రెసుకు పూర్తి మెజారిటీలేని చోట్ల ఇతర పార్టీలతో కలిసి మిశ్రమ మంత్రివర్గాలను ఏర్పాటు చేసే విషయంపై గత మే లో ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యవర్గం చర్చించింది. అయితే, అట్టి పరిస్థితులలో కాంగ్రెసు ప్రతిపక్షంగానే వుండిపోవాలని అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయానికి అనుకూలంగా అప్పుడు చేసిన వాదనలు ఇప్పటికీ సముచితమేనని అధిష్ఠాన వర్గం అభిప్రాయపడుతున్నది.

కాని, రాష్ట్రాలలో సంఘటనలు మరొకలా వున్నాయి. తమకు ఇచ్చిన సర్టిఫికెట్ పాత్రను నిర్వర్తించడం ఈ రాష్ట్రాలలోని కాంగ్రెసువాదులకు ఏమంత నచ్చినట్టు కనిపించడం లేదు.

యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గాలను పతనం చేయడానికి ఈ రాష్ట్రాలలో కాంగ్రెసువాదులు పార్లమెంటరీ పద్ధతులు, తద్భిన్నమైన ఎద్దతులను కూడా ప్రయోగించి చూస్తున్నారు. కాంగ్రెసుకు అధికార దాహం మెండు అనే దురభిప్రాయాన్ని పోగొట్టడానికి పూర్తి మెజారిటీలని రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రతిపక్షంగానే వుండిపోవాలని నిర్ణయించడం జరిగినదని కాంగ్రెసు వర్గాల వారంటున్నారు.

దొడ్డి ద్వారంద్వారా అధికారం హస్తగతం చేసుకోవడానికి చేపట్టే ప్రయత్నమైనా ప్రజాభిమానాన్ని కోల్పోవడానికి దారి తీయగలదని భావిస్తున్నారు. ఎందుకంటే జనరల్ ఎన్నికల కాలంలో వున్న కాంగ్రెసు వ్యతిరేక భావాలే ఇప్పటికీ ఈ రాష్ట్రాలలో వ్యాప్తిలో వుండడం గమనార్హం.

ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినే పరిస్థితిలోకూడా "విప్పాక్షిక ఎకీకరణ వలె" కాంగ్రెసు వుండిపోవాలా? అనేది అధిష్ఠాన వర్గాన్ని ఎదుర్కొంటున్న ముఖ్య ప్రశ్న.

పరిస్థితిని చక్కదిద్దడానికి చేయూత నివ్వరాదా? అనేది కూడా ఈ సందర్భంలో పరైన ప్రశ్న.

తమ సహకారంతో సర్వత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు సహాయపడాలని కొందరు బీహార్ కాంగ్రెసువాదులతో సహా అభిప్రాయపడుతున్నారు. రాజకీయంగాను, అవరణ రీత్యా ఈ వైఖరి సమంజసమైనదిగా భావిస్తున్నారు.

తరువాత ఏమి జరిగినప్పటికి బహ్య సంఘటన ప్రతిక్రియాన్ని కూల్చడాయాలని బీహార్ నుంచి ఇక్కడకు వచ్చిన కాంగ్రెసువాదులు కృతనిశ్చయంతో వున్నారు.

వారి వాదనలో ప్రతీకారతత్వం మూర్తీభవించి వుంది.

అయితే, మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు పట్ల బీహార్ కాంగ్రెసువాదులలో ఒక వర్గం తీవ్ర ప్రాతికూల్యం వ్యక్తపరుస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ పరిస్థితి

శ్రీ కామరాజ్‌తో శ్రీ త్రిపాఠి చర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 31— ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ త్రిపాఠి నేడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని యు. పి పరిస్థితిని వివరించినట్టు తెలుసున్నది.

సంయుక్త విధాయకదళ్ మంత్రివర్గం పడిపోయిన తర్వాత పరిస్థితి చర్చలను ఆయన వివరించినట్టు తెలుస్తున్నది. ఈ చర్చల వలన కాంగ్రెసేతర ప్రతిపక్షం అవిశ్వాస పాలయినదని ఆయన తెలిపారు

విప్లవపక్షికి రేట్ల పెంపుదలకు వ్యతిరేకంగా కాంగ్రెసు ఆందోళన గురించి కూడా ఆయన తెలిపారు.

డాక్టర్ ధర్మతేజ

సుప్రీం కోర్టుకు అప్పీల్‌కై అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 31— జయంతి షిప్పింగ్ కంపెనీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ధర్మతేజ శ్రీమతి రంజిత్ తేజ సుప్రీం కోర్టుకు అప్పీల్ చేసికొనడానికి నేడు అనుమతి నిరాకరించారు

తమను అమెరికా నుంచి ఇండియాకు రప్పించడానికి తగ్గ చర్యలను తీసికొనడం

జపాన్ వరదలలో మొత్తం రైలు గల్లంతు

టోక్యో, ఆగస్టు 30— జపాన్‌లో దేశవ్యాప్తంగా వరదలు వచ్చాయని, యమగట రాష్ట్రంలోని వరదలలో మొత్తం రైలు కొట్టుకొనిపోయినదని తెలుస్తున్నది. ఈ రైలులో 150 మంది ప్రయాణీకులున్నారు.

స్థానిక కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం ఒంటిగంటకు ఈ రైలు కటామా స్టేషన్ నుంచి వరదలకు గురయిన ప్రాంతాలవైపు బయలుదేరిన పిదప అదృశ్యమైనది వరదలలో కొట్టుకొనిపోయినట్టు అధికారులు భావిస్తున్నారు.

టోక్యోకు ఉత్తరంగా వున్న నీయగట, యమగట ప్యూకోషిమా లలో వరదలవల్ల గత రెండు రోజులలో 22 మంది మరణించారు. 83 మంది జాడ తెలియడం లేదు.

జపాన్‌లో మొత్తం 70 వేల మంది ప్రజలు వరదలవల్ల నిర్వాసితులయ్యారు.

వరదలలో కొట్టుకొనిపోయిన రైలు కోసం హెలికాప్టర్లు, పైనిక దళాలు అన్వేషిస్తున్నాని.

ఖమ్మం జిల్లాలో జనసంఘం

ప్రాబల్య సాధనకు కృషి

భద్రాచలం, ఆగస్టు 31 — ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత ఖమ్మం జిల్లాలో జనసంఘం ప్రాబల్యాన్ని సంపాదించుకుంటున్నదని భావిస్తున్నారు.

జనసంఘం జిల్లాశాఖ అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ జి సుబ్బారెడ్డి భద్రాచలం కొత్తగూడెం, బూర్గంపాడుల్లో జిల్లా కమిటీలను భద్రాచలం వంటి స్థలాలలో పట్టణ కమిటీలను ఏర్పాటుచేశారు

భద్రాచలం బ్లాక్ కమిటీ: శ్రీయుతులు చెక్క సుబ్బారావు (అధ్యక్షులు), వి. హెచ్. ఎ. శాస్త్రి (ఉపాధ్యక్షులు), రేపాక లక్ష్మణరావు (కార్యదర్శి) ముగ్గుల సూర్యనారాయణ (కోశాధికారి) భద్రాచలం పట్టణ కమిటీ: శ్రీయుతులు పువాల నిత్యయ్య (అధ్యక్షులు), మల్లాడ కృష్ణ కార్యదర్శి), ముగ్గుల సూర్యనారాయణ (కోశాధికారి).

కొత్తగూడెంబ్లాక్ కమిటీ. శ్రీయుతులు బాబూలాల్ అగర్వాల్ (అధ్యక్షులు) బాలకోటయ్య (కార్యదర్శి)

కొత్తగూడెం పట్టణకమిటి: శ్రీ కె. వి. పోమయాజులు (కార్యదర్శి)

బూర్గంపహాడ్ బ్లాక్ కమిటీ: శ్రీ అకుల రామమూర్తి (అధ్యక్షులు). సంకా వీరభద్రమ్ (కార్యదర్శి).

బ్రిటిష్ దౌత్య ఉద్యోగులపై రెడ్‌గార్డ్ దౌర్జన్యం

పీకింగ్, ఆగస్టు, 30— లండన్‌లోని బ్రిటిష్ దౌత్య కార్యాలయంవద్ద నిన్న జరిగిన సంఘటనలకు తీరనన మాదకంగా నేడిక్కడ పెద్ద ప్రదర్శన ఏర్పాటు చేశారు ఆ ప్రదర్శనలో బ్రిటిషు ధార్మిడి అఫైర్స్ దోవల్డు హాప్సన్‌ను ఒక రెడ్‌గార్డు పట్టుకొని, ఆయన జుట్టును లాగి హాప్సన్ తల వంచేటట్టు చేశాడు.

శ్రీ హాప్సన్, మరి 17 మంది విదేశీయులకు రక్షణగా వున్న పైనికులు ఆ రెడ్‌గార్డుతో పెనుగులాడి చివరకు బయటకు వంపించివేశారు.

బ్రిటిష్ దౌత్యోద్యోగులు నివసిస్తున్న పీచియాటాకా భవనం వద్ద ఈ సంఘటన జరిగింది.

అంతకు ముందు రెడ్‌గార్డులు బ్రిటిష్ దౌత్యోద్యోగుల నివాస భవనాల ముందు గుమిగూడారు. "విల్సన్‌ను ఉరితీయండి." "బ్రిటిష్ సామ్రాజ్యతత్వం నశించుగాక", 'రక్తానికి రక్తంతో ప్రతీకారం తీర్చుకుంటాము" అని నినాదాలు చేశారు.

విప్లవకారుల విరసనను వినడానికి బయటకు రావలసిందిగా హాప్సన్‌ను రెడ్‌గార్డులు కోరారు. శ్రీ హాప్సన్ బయటకు వచ్చి భవనం మెట్లమీద కల్పోన్నాడు. ఆయన చెంత మరి నలుగురు దౌత్యోద్యోగులు. అయిదుగురు చైనా పైనికులు వున్నారు.

విరసన పాఠాన్ని తడువుతూ వుండగా ఉద్రేకపూరితుడైన ఒక చైనా యువకుడు బ్రిటిషువారిపై లంపించి శ్రీ హాప్సన్ జుట్టు పట్టుకొని లాగి దౌర్జన్యం చేయబోయాడు.

మెట్లమీద వున్న చైనా పైనికులు ఆ యువకునితో పెనుగులాడి చివరకు అవతలకు తీసుకుపోయారు. కొన్ని నిమిషాల తర్వాత వారివారి భవనాలకు వెళ్ళడానికి బ్రిటిషర్లకు అనుమతి ఇవ్వబడినది తర్వాత గుమిగూడిన చైనీయులు చెదిరిపోయారు.

ఇండో-పాకిస్తాన్ సంబంధాల విషయమై రష్యా ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ ఆగస్టు 31 —

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలలో కొత్త పరిణామాలపట్ల సోవియెట్ ప్రధాని కోసిగిన్ తన ఆందోళనను వ్యక్తంచేస్తూ ఈ రెండు దేశాలమధ్య సంబంధాలు తాష్కెంట్ ఒప్పందానికి అనుగుణంగా పెంపొందాలని సూచించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఇటీవల పంపిన ఒక లేఖలో పట్టిన అసియా పరిస్థితితో సహా పెక్కు ప్రధానమైన సంఘటనలను గురించి ప్రధాని కోసిగిన్ ప్రస్తావించారు

ఈ లేఖను ఢిల్లీలోని సోవియెట్ ధ్వాది. అసైర్స్ మొన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి అందజేశారు.

అయితే ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అవరిష్కృతంగా వున్న సమస్యలపై రెండు దేశాలు ముఖాముఖి చర్చలు జరపాలనికాని, అట్టి సంప్రదింపులు జరపడానికి తమ సదుపాయాలను వినియోగించుకోవడానికాని సోవియెట్ ప్రధాని పేర్కొనలేదని అధికార వర్గాలవారు తెలియజేశారు.

భారత, పాకిస్తాన్‌లు శాంతి, సామరస్యాలతో మనుగడ సాగించడం అవసరమని శ్రీ కోసిగిన్ తన లేఖలో పేర్కొన్నాడు. రెండుదేశాలమధ్య సంబంధాలు అధ్వాన్నం కావాలని కోరే శక్తులకు ప్రోత్సాహమివ్వరాదని శ్రీకోసిగిన్ లేఖలో పేర్కొన్నాడు.

అయూబ్‌ఖాన్‌కు కూడా తాను ఒక లేఖ వ్రాయనున్నట్టు కోసిగిన్ తెలియజేశారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సెప్టెంబర్ 25 వ తేదీ నుంచి వారంరోజులపాటు సోవియెట్ యూనియన్ సందర్శించవలసి వున్నది.

రాంచి పరిస్థితి

స్వయంగా పరిశీలనకు 6వ తేదీన ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 31—రాంచిలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సెప్టెంబర్ 6వ తేదీన రాంచి సందర్శించనున్నారు.

రాంచిలో ప్రశాంత పరిస్థితి

రాంచి, ఆగస్టు 31—రాంచిలో క్రమేపీ ప్రశాంత పరిస్థితి ఏర్పడుతున్నది పట్టణంలోని దుకాణాలలో అధికభాగం నిన్న తెరిచారు. ప్రజలువిశ్వాసంగా వీధులలో తిరుగుతున్నారు.

పట్టణంలో అన్నిచోట్ల పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు పోలీసు మంత్రి శ్రీ రామానంద్ తివారీ తెలియజేశారు. రాంచిలోగాని, హతియాలోగాని నిన్న ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన్లేదు ఇంతవరకు 718 మందిని అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు.

అల్లరు జరిగిన ప్రాంతాలలో స్పెషల్ పోలీసుల నియామకం

రాంచిపట్టణంలో అల్లర్లు జరిగిన ప్రాంతాలలో మూడు వందల మంది స్పెషల్ పోలీసులకు వీహారు ప్రభుత్వం నియమించినట్టు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు.

(తొలివార్తలు 4 వ పేజీలో)

అస్సాంలో ఉత్పత్తి అయిన ముడి పెట్రోల్ రాయల్టీ రేటును రెట్టింపు చేయాలని రాష్ట్రప్రభుత్వంకోరినట్టు న్యూఢిల్లీవార్త

తీవ్రరూపందాల్చిన చైనా అంతర్యుద్ధం

చికియాంగ్ రాష్ట్రంలో మూడువేలమంది మరణించినట్టు మాస్కో రేడియో వెల్లడి

టోక్యో ఆగస్టు 31—

చైనాలో మావో సేటుంగ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తిరుగుబాటు జరిగినదని, ఈ తిరుగుబాటులో చికియాంగ్ రాష్ట్రంలోనే మూడువేలమంది మరణించారని మాస్కో రేడియో నిన్న వెల్లడించింది.

జావిన్ భవనలో చేసిన ప్రసారంలో ఈ సందర్భంగా గాయపడినవారిసంఖ్య మృతులసంఖ్యను మించిపోయినదని బాల్లు వేల ఇళ్ళు పూర్తిగా ధ్వంసమైనవని పేర్కొన్నారు.

అయితే ప్రత్యర్థివర్గాలమధ్య ఎప్పుడు సంఘర్షణలు జరిగినదీ ఆ రేడియో స్పష్టంగా పేర్కొనలేదు.

చైనా ఈశాన్య ప్రాంతాలలోను, సైబీరియా రాష్ట్రాలలోను కొంతమేర ఇటీవల సంఘర్షణలు జరుగుతున్నట్టు ఆ రేడియో పేర్కొన్నది.

కాంటన్‌లో రెడ్‌గార్డ్స్ ఆ నగర వీధులతోసేశారు. తమ నుంచి విడిపోయిన తిరుగుబాటుదారులతో కూడా పోరాడుతున్నారని ఆ రేడియో పేర్కొంది

ఈ తిరుగుబాటులో కొన్ని వేల మంది మరణించి వుండవచ్చునని విదేశ వర్గాల ద్వారా వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

రెడ్‌గార్డులకు ఆయుధాలు

పెకింగ్ రెడ్ లిబరేషన్ ఆర్మీ యూనియన్ దాడులను ఎదుర్కొనడానికి మావోవర్గం వారికి ఆయుధాలు ఇస్తున్నట్టు పీకింగ్‌నుంచి జావిన్ విలేకరి తెలియచేశారు

పీకింగ్ వైమానిక శిక్షణ కళాశాలలో ఆదివారం రెండువేలమంది విద్యార్థులకు ఆగస్టు 16వ తేదీన ఆయుధాలు పంపిణీ చేశారు.

సోవియెట్ ఎంబసీపై రెడ్ గార్డు ముట్టడి

మాస్కో, ఆగస్టు 31—క్రెమ్లిన్ రివిజనిజం కు వ్యతిరేకంగా ప్రదర్శనల సందర్భంలో ఈస్ట్ పీకింగ్‌లోని సోవియెట్ దౌత్య కార్యాలయంపై ర

"ఇజ్రాయెల్‌పై దాడికి సమయం ఆసన్నం కాలేదు"

శిఖరాగ్రసభలో ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

13 రాజ్యాల సమావేశంనుంచి తాము ఉపసంహరించుకొంటున్నట్టు సిరియా వెల్లడి

కాయిరో ఆగస్టు 31—

ఇజ్రాయెల్‌పై దాడికి సమయం ఆసన్నం కాలేదని అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ నిన్న ఇక్కడ అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభలో చెప్పారు.

13 రాజ్యాల శిఖరాగ్ర సమావేశం నుంచి తాము ఉపసంహరించుకొంటున్నట్టు సిరియా ప్రతినిధివర్గం ప్రకటించింది

ఇజ్రాయెల్‌తో పోరాటానికి అరబ్‌రిపబ్లిక్ సిద్ధంగా వున్నదని, అయితే ఇందుకు ముందుగా అరబ్‌రాజ్యాల మధ్య సమైక్యాన్ని సాధించడం అవసరమని ఆయన స్పష్టంచేశారు.

అరబ్ రాజ్యాల మధ్య ఇంకా అట్టి సమైక్యత రాలేదని ఆయన అన్నారు.

యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటోతో తాను ఇటీవల జరిపిన చర్చలను గురించి అరబ్ నాయకులకు ప్రెసిడెంట్ నాసర్ వివరించారు.

అరబ్‌రాజ్యాల మధ్య సమైక్యత సాధనకు ఇతర రాజ్యాలతో విభేదాలను త్యజించడానికి తాము సిద్ధంగా వున్నట్టు నాసర్ ప్రకటించారు.

అరబ్‌రాజ్యాల మధ్య సమైక్యత సాధనకు అవరోధాలు తొలగిపోవాలని ఆయన అన్నారు.

శిఖరాగ్ర సభ ఆయువరం కావాలన్న లక్ష్యంతో నిర్మాణాత్మక పాత్ర నిర్వహించడానికి తాము కృషి చేయగలమని అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి మహమ్మద్ ఫౌజీ అన్నారు.

ఇజ్రాయెల్ దురాక్రమణవల్ల ఉత్పన్నమైన ఎదిర్కోలకు ఎదుర్కొనడానికి ప్రెసిడెంట్ నాసర్ సమగ్రమైన పథకాన్ని సమర్పించినట్టు తెలుస్తున్నది.

నాసర్ ప్రసంగం తర్వాత జోర్డాన్‌రాజు హుసేన్, ఇరాక్ ప్రెసిడెంటు అరీఫలు మాట్లాడారు.

శిఖరాగ్ర సభ తర్వలు అత్యంత మైత్రీపూర్వక వాతావరణంలో జరిగినవని అధికారప్రతినిధి చెప్పారు.

సిరియా ప్రతినిధివర్గం ఉపసంహరణ

13 రాజ్యాల నిరాయుధీకరణ సభనుంచి తాము ఉపసంహరించుకొ ఉన్నట్టు సిరియా ప్రతినిధివర్గం నిన్న ప్రకటించింది. సిరియా ప్రతినిధివర్గం నేడు స్వదేశం వెళ్ళిపోతున్న .

ఇజ్రాయెల్ విషయంలో కఠిన చర్యలు గైకొనాలని సిరియా అల్జీరియా ప్రతినిధివర్గాలు కోరుతున్నవి.

అరబ్ శిఖరాగ్ర సభకు అల్జీరియా ప్రధాని బౌమెడియన్ హాజరుకాకుండా, విదేశాంగ మంత్రి చౌకెఫ్‌ను పంపించారు.

సిరియా ప్రతినిధి వర్గం ఈ శిఖరాగ్ర సభల పార్లమెంట్లు చూడడానికి మూడో ప్రెసిడెంట్ ఇస్మాయిల్ అయూరి చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

సిరియా విదేశాంగ మంత్రి వహాబీతో ప్రెసిడెంట్ నాసర్ కూడా చర్చలు జరిపారు.

యుగోస్లావియా విదేశాంగ మంత్రి వాషింగ్టన్ పయనం

బెల్‌గ్రేడ్ ఆగస్టు 31 — ఎర్రమఅమెరికా సంక్షోభం ఎదుర్కొనడానికి ప్రెసిడెంట్ టిటో ఎత్తుకాంక్షి అమెరికా వచ్చడుతుంది పంపాలిందట యుగోస్లావియా విదేశాంగ మంత్రి మార్కొవిచ్ వాషింగ్టన్ బయలుదేరి వెళ్ళారు

జపాన్‌లో భారీ వర్షాలు

40 మంది దుర్మరణం: 53 మందికి గాయాలు

టోక్యో, ఆగస్టు 31 — ఈశాన్య జపాన్‌లో ఇటీవల యమగాటి ఫుకుషియాలలో భారీ వర్షాలు కురిసిన పరిణామంగా సంభవించిన వరదలలో కొండచరియలలో 40 మంది మరణించారు 53 మంది గాయపడినారు. కాగా 114 మంది జాడ తెలియడం లేదు.

తప్పిపోయిన వారిలో ఎక్కువ మంది ముంపులో వుండవచ్చునని వారి వృత్తి దేహాలు కిలాలలో వుండి వుండ వచ్చు నని భయపడుతున్నారు బిగాటేలో ఒక గ్రామంలో కొండచరియలలో అడుగున మరణించారు.

హాంకాంగ్‌లో కమ్యూనిస్టుల దౌర్జన్యదర్యిలు: మరి ఇద్దరిమృతి

హాంకాంగ్ ఆగస్టు 31 — హాంకాంగ్‌లో కమ్యూనిస్టు దౌర్జన్య ఉద్యమాలు మరిద్దరు బలైనారు. ఈ దౌర్జన్యదారులు ఒకరిని సజీవదహనం చేయగా, మరొకరు పోలీసు కాల్పులలో మరణించారు.

దీనితో గత తొమ్మిది రోజులలోను ఏడుగురు మరణించారు.

అమెరికాకు చైనా హెచ్చరిక

హాంకాంగ్, ఆగస్టు 31 — అమెరికా దురాక్రమణదారులను సర్వనాశనం చేయడానికి విధ్వంసం ప్రజలలో భయం భయం కలిపి పోరాడడానికి చైనీయులు సిద్ధంగా వున్నట్టు చైనా నేడు ప్రకటించింది

ఉత్తరవియత్నాంపై అమెరికా విమానదాడులను చైనా ఖండించింది.

ఎమెన్‌పై ఒప్పందం

సౌదీ అరేబియా, ఈజిప్టులమధ్య రాజీ

కాయిరో, ఆగస్టు 31 — ఎమెన్ నుంచి ఈజిప్టు సేనల ఉపసంహరణను పర్యవేక్షించడానికి మూడు రాజ్యాల కమిటీని ఏర్పాటు చేయడానికి ఈజిప్టు సౌదీ అరేబియాలు అంగీకరించినట్టు సూడాన్ ప్రధాని మహమ్మద్ అహమ్మద్ మహ్‌జూబ్ నేడిక్కడ ప్రకటించారు

ఈ సమస్య పరిష్కారానికి ఆ రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఎమెన్ నుంచి అరబ్ రిపబ్లిక్ తన సేనలను ఉపసంహరించుకొంటుంది. కాగా ఎమెన్‌కు సౌదీ అరేబియా సైనిక సహాయాన్ని నిలిపివేస్తుంది.

ఈ ఒప్పందం సక్రమంగా అమలు జరిగేట్టు చూడడానికి ఇరాక్, మొరాక్కో, సూడాన్‌లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని అరబ్ దేశాలు కోరినవి

రాంచిలో సాధారణ పరిస్థితులు

ఉద్రేకాలను అదుపుచేసినట్టు శ్రీ వై. బి. చవాన్ వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 31 — రాంచీలో ఇటీవల జరిగిన మత కలహాలపల్ల అక్కడ ఉత్పన్నమైన ఉద్రిక్త ఎదిస్తి అదుపులోకి వచ్చినదని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాంచీలో తన ఒకరోజు పర్యటనానంతరం తనకు లభించిన అభిప్రాయాలను శ్రీ చవాన్ ప్రధానికి తెలిపిన అనంతరం పత్రికావిలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ. "అయితే అక్కడ పైనమ్మాలు తగ్గాయని మాత్రం నేను చెప్పగలను" అని అన్నారు.

రాంచీలోను, దాని శివారు హెచ్. ఇ. సి. ఫ్యాక్టరీలోను ఇటీవల జరిగిన మతకలహాలు చాలా ప్రమాదమైనవి. ఈ కలహాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించకుండా వుండడం ఒక మంచి అంశమైనదని లేకపోతే చాలా తీవ్రమైన ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడివుండేదని అన్నారు.

ఈ కలహాలలో చాలా మంది ప్రజలు మరణించారని, వీరిలో అధిక సంఖ్యాకులు అల్ప సంఖ్యాక వర్గానికి చెందినవారని అయన చెప్పారు.

ఈ సంఘటనలను గురించి న్యాయ విచారణ జరిపించడానికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. పి సిన్హా సంసిద్ధతను ఎలిబుచ్చినందుకు శ్రీ సిన్హాను శ్రీ చవాన్ అభినందించారు ఏదో ఒక వర్గంవారిది తప్పని ఈ విచారణ సంఘం నిర్ధారించవచ్చని శ్రీ చవాన్ సూచించారు.

"అక్కడ ఎదిస్థితులు తప్పుదారి పట్టాయో మనం తెలుసుకోవాలి అక్కడే ఏదో తప్పు జరిగింది. ఈ కలహాలకు దారి తీసిన కారణాలేమిటో మనం తెలుసుకోవాలి అది చాలా మంచి పని కాలదు" అని అయన అన్నారు.

కుడుకాలు నాయకులు తనను కలుసుకొని పోలీసులు జోక్యం కలిగించుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరం దరించి వుండేదని తనకు చెప్పారని శ్రీ చవాన్ పేర్కొనగలరు.

ఈ కలహాలను సమర్థవంతంగా అణచివేసినందుకు పోలీసులను అభినందించినట్టు తనకు రాంచీ తెలిసిందని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

అసలు ఈ పరిస్థితులకు కారణం ఉద్యోగసమస్య ప్రాతిపదిక అని అన్నారు.

ప్రధాని సహాయనిధికి సినీనటుడు సునీల్‌దత్ విరాళం

న్యూఢిల్లీ ఆగస్టు 31 — ప్రముఖ సినీ నటుడు సునీల్‌దత్ 1300 పౌండ్ల స్టెర్లింగులు ఇటలీలో రెండు చెక్కులను ప్రధాని జాతీయ సహాయనిధికి బహుమానంగా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి బహూకరించారు.

లండన్‌లోని ఇండియా ఫిల్మ్ సొసైటీ తరపున 300 పౌండ్ స్టెర్లింగుల చెక్కును, మిడిలీ సెక్స్‌లోని ఇండియన్ వర్కర్ల అసోసియేషన్ తరపున వెయ్యి పౌండ్ల చెక్కును శ్రీ సునీల్‌దత్ ప్రధానికి అందజేశారు.

ప్రధాని జాతీయ సహాయనిధి నిమిత్తం "యాదన్" చిత్రాన్ని లండన్‌లో ఇండియా ఫిల్మ్ సొసైటీ ప్రదర్శించింది.

తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యత్వానికి శ్రీ జగన్నాథరాజు రాజీనామా

విజయవాడ, ఆగస్టు 31 — ఇటీవల తిరుపతికొండపై జరిగిన విషాద మరణాలను అరికట్టలేకపోవడంలో తన బాధ్యతహాడా వున్నదని, తాను ఉద్యోగులను సరిగా నిర్వహించనందుకు చింతిస్తూ ట్రస్టుబోర్డు సభ్యత్వానికి తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ శ్రీ గదిరాజు జగన్నాథరాజు రాజీనామాను ముఖ్యమంత్రికి పంపారు.

రాజీనామాను అంగీకరించినది లేనిది తెలియదు.

ఇందిర ప్రభుత్వ పతనానికి అవరోధం

శ్రీ లోహియా వివరణ

లక్నో, ఆగస్టు 31 — అతివాద కమ్యూనిస్టులతో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి మితవాద ఎజెండా జనసంఘం స్వతంత్ర అంగీకరించక పోవడమే కేంద్రంలో కాంగ్రెసుప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రతిబంధకంగా వున్నదని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నిన్న ఇక్కడ చెప్పారు

ఆయన యు. ఎన్. ఐ. విలేకరితో మాటాడుతూ మితవాద కమ్యూనిస్టుపార్టీతో కూడా సహకరించడానికి ఆ పక్షాలు అంగీకరిస్తున్నవి కాని అతివాదులతో ఆ అవకాశం రావడానికి తిరస్కరిస్తున్నవని డాక్టర్ లోహియా అన్నారు.

ఈ పరిణామాల దృష్ట్యా జనసంఘం వ్యతిరేక పార్టీలతో ఒక ఒప్పందానికి రావడానికి మితవాద కమ్యూనిస్టులు ఒప్పుకోవడం లేదని కూడా ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో భారతీయ క్రాంతిదళ్

కాంగ్రెసు నుంచి విడిపోయినవారితో మంతనాలు

భోపాల్, ఆగస్టు 31 — రాష్ట్రంలో ఇటీవల సంభవించిన రాజకీయ పరిణామాల దృష్ట్యా తమతో చేతులు కలపవలసిందిగా భారతీయ క్రాంతిదళ్ మధ్యప్రదేశ్ అధ్యక్షుడు కాంగ్రెసు నుంచి విడిపోయిన వారిని కోరారు.

భారతీయ క్రాంతిదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ భాన్వర్‌లాల్ సహకార పత్రికలవారితో మాట్లాడుతూ ఈ సంవత్సరంలో కాంగ్రెసు నుంచి విడిపోయి వచ్చిన వారితో ఈ పరిణామం చర్చలు జరిపామని తెలియచేశారు.

ఈ సమస్యను ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ దృష్టికి తీసుకొని వెళ్ళగలమని కూడా వారు చెప్పారు.

సంయుక్త విధాయక్‌దళ్ తమకు ప్రత్యేకంగా ప్రాతినిధ్యంలేనప్పటికీ దాన్ని తాము పూర్తిగా బలపరుస్తున్నామని శ్రీ సహకారాలు అన్నారు.

రాష్ట్రంలో 50 వేలమంది సభ్యులను చేర్చాలన్నది భారతీయ క్రాంతిదళ్ లక్ష్యమని శ్రీ సహకారాలు చెప్పారు.

హైదరాబాద్ జిల్లాలో ఆహార పరిస్థితి

సంతృప్తికరంగా వున్నట్టు కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 31 — హైదరాబాద్ జిల్లాలో ఈ సంవత్సరం వర్షపాతం సంతృప్తికరంగా వున్నదనీ, గత మూడేళ్ళుగా వీళ్ళలేక వట్టిపోయిన చెరువులన్నీ ఈసారి భారీవర్షాలవల్ల నిండాయనీ జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. చంద్రమౌళి నిన్న పత్రికలవారికి తెలిపారు.

అయితేనేం ఎక్కడాలలో వరిసాగు చేయడం జరిగింది. మూసీ ప్రాజెక్టుక్రింద 33 వేల ఎకరాలు సాగుచేయబడినాయని ఆయన చెప్పారు.

జిల్లా ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వున్నదనీ, అయితే ఎంతదూరకు కొరతగా వున్నదనీ ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లా రైతులకు ఎరువులు

సరఫరా విషయమై జిల్లా కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 31 — అర్థిక ఇబ్బందుల వల్ల ఎరువుల కొనుగోలు చేయలేని రైతులకు తోడ్పడడానికి, వరి ధాన్యం ఎగుమతి ప్రోత్సాహించడానికి ప్రత్యేక స్కీమును సర్దుబాటుచేసినట్టు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వెంకటరత్నం ఈమధ్య ఎత్తికి ప్రతినిధులకు తెలిపారు.

ధాన్యాన్ని తీసుకొని రేపల్లె, తెనాలి, బాపట్ల తాలూకాలలో సహకార మార్కెటింగ్ సొసైటీలు రైతులకు ఎరువులను ఇస్తాయి. మూడు బస్తాల వరకు రెండు బస్తాల అమోనియం సల్ఫేటును ఇస్తారని, ఎరువుల వెలపోగా ధాన్యానికి చెల్లించవలసిన బకాయను రైతులకు చెలిస్తారని కలెక్టరు వివరించారు.

గుంటూరు జిల్లాలో ఎరువుల ఎదిస్థితి బాగానే ఉన్నదని, అమోనియం సల్ఫేటు ఎకరానికి 50 కిలోల అమోనియం సల్ఫేట్ ఎంపిచేయడం ఇప్పటి వరకు ఈ జిల్లాలో 47 వేల టన్నుల ఎరువు పేరిందనీ, సెప్టెంబర్ అక్టోబర్ నెలలో అవసరమైన నిల్వలు పుష్కలం మిల్లర్లివద్ద ఉన్నాయనీ కలెక్టర్ తెలిపారు.

గుడివాడ, ఆగస్టు 31 — ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్‌ఫ్రంట్ కార్యవర్గ సమావేశం ప్రెసిడెంటు శ్రీ ఎనుపులపాటి కోటేశ్వరరావు అధ్యక్షతన నేడు సాయంత్రం 5 గంటలకు ఇక్కడ జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్నమనేని రూపతిరాయుడు తెలియచేశారు.

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కులో రాష్ట్రపతి జాకిర్ హుసేన్ అశోక మొక్కను నాటుతున్న దృశ్యం

సినిమానటుల కొల్పుల కేసు

ఇన్‌స్పెక్టర్ థానియేల్, పోలీస్ వైటర్ సాక్ష్యాలు

మద్రాసు, ఆగస్టు 31 — సినిమానటుడు రాధ ఎం. ఆర్ సు కాల్చిన సమీప రెండుసార్లు కాల్పులు జరుపుతున్నట్టు రాయపేట పోలీసుస్టేషన్‌లో రిపోర్టు అప్పగించడానికి వెళ్ళినప్పుడు ఏడ్యనిర్మాత శ్రీ వాసు ఇచ్చిన వాగ్మూలాన్ని పోలీసుస్టేషన్ జనరల్ డయరీలో రికార్డు చేసుకోలేదని తెలుస్తున్నది.

నిన్నటి విచారణ సందర్భంలో పోలీసు స్టేషన్, రైటర్ (ప్రాసిక్యూషన్ సాక్షి.39) శ్రీ రామస్వామి సాక్ష్యం ఇస్తున్న సందర్భంలో ఈ విషయం వెల్లడింపబడింది.

శ్రీ వాసు వాగ్మూలంలోని ఈ భాగం చాలా ముఖ్యమైందని తనకు తెలుసునని శ్రీమన్మృతిలోని 154వ సెక్షన్ పకారం పోలీసులు పేకరించే మొదటి సమాచారంలో చెప్పిందంతా రికార్డు చేయవలసివుంటుందని కూడా శ్రీ రామమూర్తి చెప్పారు.

వాసు ఇచ్చిన వాగ్మూలాన్ని రికార్డు చేయడం అయిపోయిన తరువాత వాసు ఈ విషయాన్ని చెప్పారని అందు చేత ఈ భాగాన్ని తాను రికార్డు చేయలేదని రామమూర్తి చెప్పారు.

అడిగిన రాధ, ఎం. జి. ఆర్.లను అనుమతిలో చేర్చినట్టు వాసు చెప్పినందున తాను అనుమతికి వెళ్ళి దారిద్రర వాగ్మూలాలను రికార్డు చేయవచ్చునని భావించినట్టు కూడా రామమూర్తి చెప్పారు.

ప్రతివాది అడ్వకేటు ప్రశ్నించినపుడు సెషన్‌కు వ్యాఖ్యం చేయుండిన రివాల్వర్‌లో మూడు ఉపయోగించని తోటాలు ఉన్నట్టు రామమూర్తి చెప్పారు కాల్పిన మూడు గుండ్లను కూడా ఎవరికో అప్పగించడం జరిగిందని ఆయన అన్నారు.

కోర్టులకు సంపించే వస్తువుల జాబితాను రికార్డు చేసే 91.ఎ పారంలో తాను వాగ్మూలాన్ని తీసుకున్నట్టు రామమూర్తి చెప్పారు అదికూడా రాత్రి 10.00 గంటల తరువాత రికార్డు చేసినట్టు ఆయన చెప్పారు. వాసు వాగ్మూలం మాత్రం సాయంత్రం ఏడు గంటలకే తీసుకోబడిందని ఆయన అన్నారు

అనుమతిలో సెంట్ థామస్ మౌంట్ పోలీసు స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ శ్రీ జనార్దనన్ ఎం. జి ఆర్ వాగ్మూలాన్ని రికార్డు చేస్తూ ఉన్నందున తరువాతకూడా వాసు చెప్పిన దాన్ని తాను రికార్డులోకి ఎక్కించలేదని ఆయన చెప్పారు.

రివాల్వర్‌ను పోలీసు కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చేదాక తనను భద్రపరచవలసిందిగా ఇన్‌స్పెక్టర్ నథానియేల్ అడగించినట్టు రామమూర్తి చెప్పారు కాల్పులు జరిగిన ప్రదేశం మనస్థానం అయినందున తాను రివాల్వర్‌ను సెంట్ థామస్ మౌంట్ పోలీసు స్టేషన్‌కు అందజేయవలసి వుంటుందని భావించినట్టు ఆయన తెలిపారు.

రివాల్వర్‌ను రెండు రోజులవరకు రాయపేట పోలీసుస్టేషన్‌లో ఉంచడం జరిగిందని, తరువాత పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు డి. ఎస్. పి. (పి. ఐ డి.) రంగనాథన్‌కు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు.

అమలులో ఉన్న పోలీసు నిబంధనలలోని 73 వ క్లాజు ప్రకారం జనరల్ డయరీ ఉండడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

కాని అప్పుడు ప్రతివాది అడ్వకేటు జోక్యం కల్పించుకొని ఆ నిబంధనలను చదవవలసిందిగా సాక్షిని కోరిన వ్యక్తి తాను వాటిని చదవలేనని ఆయన చెప్పారు.

కొందరు కాన్స్టేబుల్స్‌కు ఇంగ్లీషు రానందున ఆ నిబంధనలు తమిళంలో వున్నాయేమో చూపవలసిందిగా జడ్జి అన్నప్పుడు ప్రతివాది అడ్వకేటు "లేదు"ని చెప్పారు.

తాను ఎస్. ఎస్. ఎల్. సి వరకు ఇంగ్లీషు చదువుకున్నట్టు సాక్షి చెప్పాడు.

జడ్జి: అయితే నీకు ఇంగ్లీషు చదవడం వచ్చివుండాలి.

రాయపేట అనుమతిలో తాను కాజ్ యూనిఫార్మ్‌లోకి వెళ్ళినప్పుడు ఇన్‌స్పెక్టర్ జనార్దనన్ ఎం. జి ఆర్. ప్రక్కన కూర్చుని ఏదో గ్రామకుంటున్నారని రామమూర్తి చెప్పారు. తాను ఎం.జి.ఆర్. మాట్లాడం వినలేదని ఆయన అన్నారు. తన రిపోర్టులో తాను అనుమతికి వెళ్ళినట్టు ఎం.జి.ఆర్. వాగ్మూలాన్ని ఇన్‌స్పెక్టర్ జనార్దనన్ రికార్డు చేస్తున్నట్టు ఉదహరించలేదని ఆయన అన్నారు. ఇన్‌స్పెక్టర్ చేతిలో ఒక నోట్‌బుక్ వుండడంవల్ల ఆయన వాగ్మూలం కోసం వెళ్ళినప్పుడు తాను స్టేషన్‌లో లేనని, రికార్డుచేసుకున్నట్టు భావించినట్టు రామమూర్తి చెప్పారు.

తాను 7.20 గంటలకు అనుమతికి వెళ్ళేటప్పుడు వానును స్టేషన్‌లో కూర్చొమని చెప్పానని కాని 10.00 గంటలకు తాను తిరిగి స్టేషన్‌కు తిరిగి వచ్చేటప్పటికి వాసు స్టేషన్‌లో లేనని రామమూర్తి చెప్పారు.

వాసు ఎక్కడికి వెళ్ళింది తాను అడగలేదని ఆయన అన్నారు. వాసు స్టేషన్‌కు వచ్చినప్పుడు ఆయన వెంట ఎం. జి ఆర్ పాడి (ప్రాసిక్యూషన్ సాక్షి.18) తిరుచెల్లెస్వామి (ప్రాసిక్యూషన్ సాక్షి.20) వున్నారని రామమూర్తి చెప్పారు. మరొకవ్యక్తి కూడా వున్నాడని అయితే ఆయనెవరో తనకు తెలియదని సాక్షి చెప్పారు.

ప్రతివాది అడ్వకేట్: మీ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రాత నీకు తెలుసునా?

పబ్లిక్ ప్రాసిక్యూటర్: దీని కి నేను అభ్యంతరం తెలుపుతున్నాను. సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రతికేకున్నాడు ఆయన ప్రాత తెలుసుకోవడానికి ఈ సాక్షిని ప్రశ్నించవలసిన పనిలేదు.

జడ్జి: నిన్న ఇన్‌స్పెక్టర్ కాకి చెందిన ఒక అధికారి ఆ కాకి కమిషనర్ ప్రాతను గుర్తుచేస్తాడు. ఇన్‌స్పెక్టర్స్ కమిషనర్ ప్రతి కేకున్నారు గుర్తు వా (నవ్వు) అన్నప్పుడు సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రాతను తన గొంతుదానికి సాక్షిని అనుమతించారు.

జనవరి 12 న సాయంత్రం 7.00 - 11.00 గంటల మధ్య జనరల్ డయరీలో ప్రాసినట్టు చెప్పబడుతున్న విషయాలు తరువాత కొంతకాలానికి ప్రాసినవి కావా అని ప్రతివాది అడ్వకేటు చేసిన సూటిగల సాక్షి నిరాకరించారు తాను వానును (ప్రాసిక్యూషన్ సాక్షి - 4) జనవరి 12 మధ్యాహ్నానికి ముందు కలుసుకోలేదనడం పరికారాదని రామమూర్తి అన్నారు.

పోలీసు అధికారి సాక్ష్యం

ప్రారంభంలో మైలాపూర్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సత్యాంబేరీ (ప్రాసిక్యూషన్ సాక్షి-28) తన నాత్యంలో రాయపేట పోలీసు ఇలాకా పాధ్యత కూడా తనదేనని అన్నారు.

కాల్పులు జరిగిన రోజు తాను తేనాంపేట పోలీసు సేవన్‌లో ఉన్నానని రాయపేట పోలీసు స్టేషన్‌లో సెంట్రి డ్యూటీ నిర్వహించుతున్న వ్యక్తి సాయంత్రం 6.30 గంటలకు తనకు ఫోనుచేసి ఎం. జి. ఆర్. గార్డెన్‌లో కాల్పులు జరిగినట్టు సినీమా నటులు రాధ., ఎం. జి ఆర్. రాయపేట అనుమతికి ఉన్నట్టు చెప్పాడని అన్నారు. తాను అనుమతికి వెళ్ళినపుడు అక్కడ ప్రజలు గుంపులు కూడి ఉన్నారని, వెంటనే తాను బందోబస్తు ఏర్పాటు చేశానని ఇన్‌స్పెక్టరు నథానియేల్ చెప్పారు. తాను ఈ సమయాన్ని చెంగల్పట్టు డి. ఎస్. పి. శ్రీ దొరైస్వామి మొదలియార్‌కు (ప్రాసిక్యూషన్ సాక్షి—11) తెలియచేసినట్టుఆయన చెప్పారు.

ఈ సంఘటనకు సంబంధించి సెంట్ థామస్ పోలీసుస్టేషన్ డ్యూటీ ఆఫీసరుకు తెలియజేయబడిన దని ఆయనఅన్నారు.

రాయపేట పోలీసుస్టేషన్‌కు తాను రాత్రి 11.00 గంటలకు వెళ్ళినప్పుడు రామమూర్తి (ప్రాసిక్యూషన్ సాక్షి 39) వాసు అప్పగించిన నోటుకు చూపెట్టారని ఆయనఅన్నారు.

పోలీసు కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చేవరకు గన్‌ను భద్రంగా ఉంచవలసిందిగా తాను రామమూర్తిని ఆదేశించినట్టు ఆయన చెప్పారు.

క్రాసు పరీక్ష చేసినప్పుడు సాక్షి ఈ క్రింది విషయాలు చెప్పారు.

పెట్రోలు చేసిన సెంటీ పేరు తనకు తెలియదని ఆయన చెప్పారు. రాయపేట పోలీస్‌స్టేషన్ నుంచి ఫోను వచ్చినట్టు భావించానని ఆయన అన్నారు ఇప్పటికీ కూడా సెంట్రికి ఈ సమాచారం ఏ విధంగా తెలిసిందనే విషయం తనకు తెలియదని ఆయన అన్నారు.

సెంట్రి 6.30 గంటలకు తనకు ఫోనుచేసినప్పుడు రాయపేట పోలీసుస్టేషన్ ఇన్‌చార్జిగా ఎవరు వున్నారో తనకు తెలియదని ఆయన అన్నాడు. రాత్రి 11 గంటలకు తాను స్టేషన్‌కు వెళ్ళినప్పుడు తాను స్టేషన్‌లో లేనని, తనకు పోనుచేసి ఎం. జి. ఆర్. ఎక్కడికి వెళ్ళి దీకూడ తానుఅడగలేదని ఇన్‌స్పెక్టర్ నథానియేల్ అన్నారు.

నేరానికి సంబంధించిన వస్తువులను చట్టప్రకారం ఆ ప్రాంతంలోవున్న మెజిస్ట్రేటుకు పంపించాలని తనకు తెలుసునని ఆయన అన్నారు.

మనస్థానంలో ఈ సంఘటన జరిగినందున సైదాపేట మెజిస్ట్రేట్ అధీనంలోకి వస్తుందని ఆయన అన్నారు తాను పోలీసు కమిషనర్ ఆదేశాల ప్రకారం రివాల్వర్‌ను సైదాపేట మెజిస్ట్రేటుకు పంపించవలసిందిగా చెప్పలేదని ఆయన అన్నారు.

జీహారు మంత్రి వర్గం విస్తరణావకాశాలు

స్త్రీలకు, ఆదివాసులకు, హరిజనులకు ప్రాతినిధ్యం లభించనున్నట్టు ఠాకూర్ వెల్లడి

మండల్‌ను బలపరుస్తున్నట్టు చెప్పబడే ఎస్. ఎస్ పి. సభ్యులు తాము సిన్హా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నట్టు సంయుక్తప్రకటన

పాట్నా, ఆగస్టు 31 —

బీహారు మంత్రివర్గాన్ని త్వరలో విస్తరించడం జరుగుతుందని స్త్రీలకు, ఆదివాసులకు, హరిజనులకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతుందని ఉపముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

అయితే తన ప్రకటనను శ్రీ ఠాకూర్ వివరించలేదు రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడి నప్పటికీ ముఖ్యమంత్రి ఇంతకు పూర్వం చేసిన ప్రకటన ఇప్పటికీ అమలులో ఉన్నట్టేనని ఆయన అన్నారు.

ఈ విషయంలో సంయుక్త విధాయక్‌దళ్‌లో ఎట్టి విభిన్నాభిప్రాయం లేదని ఆయన అన్నారు. పై వర్గాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలనే విషయంలో పూర్వంచేసిన ప్రకటనలకు సంయుక్త విధాయక్‌దళ్ ఇప్పటికీ కట్టుబడే ఉన్నదని ఆయనఅన్నారు.

మండల్ ప్రకటన

మాజీ ఆరోగ్యమంత్రి శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రఅసెంబ్లీలో ప్రతిపక్ష కాంగ్రెసు పార్టీనాయకుడు శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా ఢిల్లీనుంచి తిరిగివస్తే తాను గవర్నరీకు తన రాజీనామా సమర్పించుకోగలనని చెప్పారు.

తనవెంట 25 మంది శాసనసభ్యులు ఉన్నట్టు శ్రీ మండల్ నిన్న పునరుద్ఘాటించారు. ఎస్. ఎస్. పి నాయకుల లెవరివల్ల వారు విడుదల ప్రకటనలు చేయవలసి వచ్చిందని ఆయన అన్నారు.

సంయుక్త విధాయక్‌దళ్ ప్రతుత్వాన్ని "కోవిడ్‌దళ్ - కాంగ్రెసు" కలసి పడగొట్టడం తాయమని ఆయన అన్నారు.

లోహియా ప్రకటన

రాంచీలో సందర్శించాలనే ఉద్దేశంతో తాను ముఖ్యంగా బీహారు వచ్చానని మంత్రివర్గ సంక్షోభం రెండవ కారణమని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నిన్న ఇక్కడ అన్నారు మంత్రివర్గ సంక్షోభం సంయుక్త సోషలిస్టు పార్టీకు అనుకూలంగా పరిష్కారం కాలేదని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

సంక్షోభం మరీ తీవ్రమైతే అసెంబ్లీని తిరిగి సమావేశపరచడమా లేక కొత్త ఎన్నికలు జరపడమా అనే విషయంలో ఏదో ఒక మార్గాన్ని అనుసరించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం పడేశాక పెట్టినప్పుడల్లా, అ పోలీసు మన బిల్లులను అసెంబ్లీ ఆమోదించిందని కాని ఏది అమ్యాసం ప్రభుత్వానికి పూర్తిగా ఉందని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర మంత్రివర్గాలన్నింటిలో బీహారు ప్రభుత్వ పరిపాలన బాగున్నట్టు డాక్టర్ లోహియా చెప్పారు.

జగదేవ్ ప్రసాద్ ప్రకటన

తనతోపాటు మొన్న మొన్నటి వరకు సంయుక్త విధాయక్ దళ్‌లోవుండి, 24 మంది శాసన సభ్యులు శ్రీ మండల్‌ను పూర్తిగా సమర్థిస్తున్నట్టు కోవిడ్‌దళ్ కన్వీనర్ శ్రీ జగదేవ్‌ప్రసాద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు తాను బీహారును

దేశాభివృద్ధి సాధనలో సహకారోద్యమ ప్రాధాన్యం

కమలాపురంలో కోపరేటివ్ రైస్ మిల్లును ప్రారంభిస్తూ విజయభాస్కరరెడ్డి వివరణ

కడప, ఆగస్టు 31— దేశాభివృద్ధి సాధన సహకారోద్యమం ద్వారానే సాధ్యమని. సహకారోద్యమంలో కొన్ని లోపాలున్నప్పటికి వాటిని సరిదిద్దుకొని, సహకార సంస్థలను నిజమైన ప్రజా సంస్థలుగా తీర్చి దిద్దాలని ఆంధ్ర ప్రదేశ్ సహకారశాఖ మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి వివరించారు.

150 వేల రూపాయల అప్పుతో కడప జిల్లా కమలాపురంలో నిర్మించిన కోపరేటివ్ రైస్ మిల్లును ఇటీవల ప్రారంభం చేస్తూ శ్రీ విజయభాస్కరరెడ్డి, ఒక టిస్పర సంవత్సరాల స్వల్పవ్యవధిలోనే రాష్ట్రంలో స్టేట్ కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌వారు 104 కోపరేటివ్ రైస్‌మిల్లులను నిర్మించారని చెప్పారు.

ఇది పెద రికార్డు అని, ఇంతటి అభివృద్ధి ఇటీవల స్వల్పవ్యవధిలో ఏ రాష్ట్రంలో జరగలేదని అయన అన్నారు.

ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి వరుసకు అధ్యక్షత వహించారు.

జిల్లాకలెక్టర్ శ్రీ కృష్ణ జిల్లాపరిషత్తు అధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి పార్లమెంట్ సభ్యులు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి ఇతర అధికార అనధికార ప్రముఖులు మంత్రులతో పాటు కమలాపురం వచ్చారు.

కమలాపురం మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ గోవిందరెడ్డి స్వాగతం చెబుతూ ఈ మిల్లుకు కావలసిన అడిగారాలను, ఉద్యోగుల జీతాల చెల్లింపుకుమాత్రమే కాక పాటు గాట్సు ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కడప మునిసిపాలిటీ ఎన్నికల కార్యక్రమం

కడప మునిసిపాలిటీకి సెప్టెంబరు 24 వ తేదీన ఎన్నికలు జరుగుతాయని. 25 వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని ప్రత్యేకాధికారి తెలియజేశారు.

నామినేషన్లు దాఖలు చేసే తుదిగడువు ఆగస్టు 31 వ తేదీ స్క్రూటినీ సెప్టెంబరు రెండవ తేదీన జరుగుతుంది. ఉపసంహరణ నాలుగవ తేదీ లోగా జరగాలి

జిల్లాలో ఇరిగేషన్ పనులకు ఏడు లక్షలకుపైగా మంజూరు

జిల్లా మేరకు ఇరిగేషన్ ఎస్టిమేట్లు ప్రభుత్వం 7 43 వేల రూపాయలకు కేటాయించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ. డబ్ల్యు.డి) శ్రీ నారాయణరావు జిల్లా పరిషత్తు సమావేశంలో చెప్పారు.

ఈ మొత్తంలో 4.99 లక్షల మైనర్ ఇరిగేషన్ ఎత్తకాలకు. 1 27 లక్షల రూపాయలు లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తకాలకు కేటాయించినట్లు అయన తెలియజేశారు.

ఆర్థికమైన ఇబ్బందుల దృష్ట్యా కొత్త పథకాలను చేపట్టే అవకాశం లేదని. ఎస్టిమేటు పూర్తి కానప్పటివి పూర్తి చేయడానికే ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అయన చెప్పారు.

జిల్లా పరిషత్తు స్థాయీ సంఘాలు

కడపజిల్లా పరిషత్తు వివిధ స్థాయీసంఘాలకు శ్రీయుతులు పి. బాసిరెడ్డి [ఎం. ఎల్. ఎ]. ఆర్. రామసుబ్బారెడ్డి [ఎం. యల్ ఎ] కె. రామయ్య (ఎం ఎల్. ఎ] హాజీ మహమ్మద్ రహంతుల్లా [ఎం ఎల్ ఎ] విద్య ఉపాధ్యక్షులు (ఎం. ఎల్. ఎ] ఎన్నికయ్యారు.

హైదరాబాద్‌లో మోహర్ బహార్ వార్షికోత్సవాలలో అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

చెనెత కార్మికుల దుస్థితి

ముఖ్యమంత్రికి శ్రీ ప్రగడ కోటయ్య అభ్యర్థన

వీరాల ఆగస్టు 31 — రాష్ట్రంలో వివిధ కేంద్ర చేనేత సహకార సంఘాల నుంచి ప్రభుత్వానికి అవసరమైన 80 శాతం వస్త్రాలను కొనాలని కేంద్ర ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసివున్న 75 లక్షల రూపాయల రిబేటులో 14 లక్షల రూపాయలను విడుదలచేయాలని ప్రభుత్వం దాదాపు కాలం క్రితమే ఆదేశించినా ఇంతవరకు అమలుజరుగలేదని శ్రీ ప్రగడ కోటయ్య ఎం ఎల్.ఏ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి విన్నవించారు ఈ విషయమై త్వరలో చర్య తీసుకొని చేనేత కార్మికులకు తోడ్పడాలని అయన కోరారు

పశ్చిమ గోదావరిలో బియ్యం సప్లయి పరిస్థితి

కలెక్టర్ వివరణ

కాకినాడ, ఆగస్టు 31— పశ్చిమ గోదావరిజిల్లా ఇప్పుడు బియ్యం విక్రయాలు ఆక్కడ నెలవరకు సరిపోతాయని అన్నటికి బయటి ప్రదేశాల మార్కెట్లకు వస్తుందని పశ్చిమ గోదావరినుంచి బియ్యం ఎగుమతి చేసే రాష్ట్రాలలో కూడా అన్నటికి పంటలు కొతకొలం సమీపిస్తుంది. కావున ఆహార పరిస్థితి మెరుగు కాగలదని జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ జిల్లాకు అవసరమైన బియ్యం రకాలను ఈ మధ్యకాలంలో బయటికి ఎగుమతి చేయడం జరగదని కూడా అయన తెలిపారు

వరి ధాన్యానికి బియ్యానికిఇచ్చే ప్రోత్సాహక బోనస్ పథకంకింద భారత ఆహార కార్పొరేషన్‌కు మూడువేల టన్నుల మంచి బియ్యాన్ని ఉప్పుడు బియ్యాన్ని సరఫరా చేయటకు అంగీకరించారని ఇంకా ఎక్కువ బియ్యాన్ని కూడా మిల్లర్లు ఇవ్వవచ్చని కలెక్టర్ తెలిపారు.

1967 లోగా రాజకీయ రాయితీలు అమలు ఇవ్వడం పూర్తికాకపోవచ్చని ఈ పనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చిందని మంజూరు చేసిందని కలెక్టర్ అభిప్రాయపడినారు.

నాలుగు వందల క్వింటాల్‌ల ధాన్యం పట్టివేత

కాడేపల్లిగూడెం ఆగస్టు 31 — గోరింట గ్రామంలో అధికారులు ఈ మధ్య దాచి వుంచినధాన్యం నాలుగువందల క్వింటాలను పట్టుకున్నారు

5¾ శాతం రాష్ట్రప్రభుత్వాల ఋణాలు 1979

రాష్ట్రం	మొత్తం (కోట్ల రూపాయలలో)	జారీ విలువ శాతం
1. ఆంధ్రప్రదేశ్	10.00	97.00
2. అస్సాం	2.50	97.00
3. బీహార్	5.00	97.00
4. గుజరాత్	10.00	99 00
5. హర్యానా	2.75	97 00
6. కేరళ	4.50	97.00
7. మధ్యప్రదేశ్	5.50	97.00
8. మద్రాసు	17 00	98.00
9. మహారాష్ట్ర	20.00	99.00
10. మైసూరు	6 50	97.00
11. ఒరిస్సా	4.00	97.00
12. పంజాబ్	3.00	97.00
13. రాజస్థాన్	4.00	97.00
14. ఉత్తరప్రదేశ్	12.00	98 00
15. పశ్చిమ బెంగాల్	8.00	98.00

ఈ అన్ని ఋణాలను ఏకరూపం చేయడం 1980 ఎప్రిల్ ఒకటవ తేదీ శుక్రవారంనాడు ప్రారంభమగును. 1987 సెప్టెంబర్ 9 వ తేదీ శనివారంనాడు కాని జారీ చేయబడ్డ మిత్తాయి సరిపడినన్ని దినాలు అంటే అంతకు ముందుగా గాని దినాల స్వీకరణను ఆపు చేసేదరు ఇందు నోటిపై చేసిన మొత్తాలకంటె ఎది శాతం ఎక్కువమేరకు దినాలను స్వీకరించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు గలదు

ఈ ఋణాలను 12 సం॥ తర్వాత 1979 సెప్టెంబర్ ఒకటవ తేదీనే సరికిసరి చెల్లించెదరు ప్రతి సంవత్సరం వడ్డీని అర్ధ సంవత్సరానికొకసారి మార్చి ఒకటవ తేదీన సెప్టెంబర్ ఒకటవ తేదీన చెల్లిస్తారు.

పై అన్ని ఋణాలకు దినాలను సగదు రూపీణానాని చెక్కు రూపీణానాని చెల్లింపవచ్చును.

ఈ క్రింది ఋణాలయొక్క సెక్యూరిటీలను, ఆ యా రాష్ట్ర ప్రభుత్వాల కొత్త ఋణాలలోకి సరికిసరి మార్చుకోవడానికి అంగీకరించెదరు.

కన్వర్టిస్ విమిత్తం అప్పగించిన ఋణం పేరు	జారీ చేయదగు కొత్త ఋణం పేరు
1. 4 శాతం ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ఋణం 1967	5¾ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1979
2. 4 శాతం బీహార్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967	5¾ శాతం బీహార్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1979
3. 4 శాతం మధ్య ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967	5¾ మధ్యప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1979
4 4 శాతం మద్రాసు ఋణం 1967	5¾ శాతం మద్రాసు ఋణం 1979
5 4 శాతం బొంబాయి రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967/ 4 శాతం సౌరాష్ట్ర రాష్ట్ర అభివృద్ధి ఋణం (సెకండ్ సిరీస్) 1967	5¾ శాతం మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధి ఋణం 1979
6 4 శాతం మైసూరు రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967	5¾ శాతం మైసూరు రాష్ట్ర అభివృద్ధి ఋణం 1979
7 4 శాతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1967	5¾ శాతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1979
8 4 శాతం పశ్చిమ బెంగాల్ ఋణం 1967	5¾ శాతం పశ్చిమ బెంగాల్ ఋణం 1979

కన్వర్టిస్ విమిత్తం అంగీకరించిన సెక్యూరిటీలపై వచ్చు వడ్డీ సంవత్సరానికి 4 శాతం చొప్పున 1967 ఆగస్టు 31వ తేదీ వరకు ఈ తేదీ కలవుకొని చెల్లించెదరు

బెంగుళూరు బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా) కలకత్తా, కాన్పూర్, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీలలోని రిజర్వ్ బ్యాంకి ఆఫ్ ఇండియా ఆఫీసులలోను. పాట్నాలోని స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంకి ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిలోను పై అన్ని ఋణాలకు దరఖాస్తులను స్వీకరించెదరు

ఆయా రాష్ట్రాలలోని మిగతా ప్రదేశాలలో గూడ ఈ క్రింద చోట ఏర్పాటులు స్వీకరించబడును:

1. ప్రభుత్వ ట్రెజరీ ఏజెంటులు నిర్వహించే స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా సబ్సిడియరీ బ్యాంకుల బ్రాంచీలలోను.
2 ప్రభుత్వ ట్రెజరీ ఏజెంటులు నిర్వహించు తన సబ్సిడియరీ బ్యాంకులు లేనిచోట్ల స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను
3 పైన పేర్కొన్న బ్రాంచీలు లేనిచోట్ల ట్రెజరీలు సబ్‌ట్రెజరీలు (అస్సాం ఎస్టేటు బెంగాల్ రాష్ట్రాలలో మినహాయించి) లోను.

హర్యానా పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలకోసం దరఖాస్తులను తండీషరీలోని స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచీలో కూడా స్వీకరించెదరు.

ఏ 'రిసీప్టింగ్ ఆఫీసు' ఎంపైనా నోటిఫికేషన్‌ల దరఖాస్తు ఫారాలు ప్రభుత్వం పొందవచ్చు ను

బెంగుళూరు బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా) కలకత్తా, కాన్పూరు, మద్రాసు, నాగపూరు మరియు న్యూ ఢిల్లీలలోని రిజర్వ్ బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచీలలో దరఖాస్తులు పెట్టుకున్న దరఖాస్తుదారులకు వారు దరఖాస్తు పెట్టుకున్న ఋణాలు మొత్తాలు మించి వసూలయి ట్టయితే వారికి వారు చెల్లించిన ధనాని, ఇతర రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలకు (ఎక్కువ మొత్తాలు వసూలుకాని రాష్ట్రాల ఋణాలను) మార్పు చేసుకొనేందుకు వారి అనుమతిపైన వీలుకల్పించబడును ఈ సౌకర్యాన్ని వినియోగించుకొనడానికి దరఖాస్తుదారులు "సెక్యూరిటీ అప్పన్ పారాలను పూర్తిచేయవలసి యుండును. పైన పేర్కొన్న రిజర్వ్ బ్యాంకి ఆఫ్ ఇండియా ఆఫీసులలో "ఈ సెక్యూరిటీ అప్పన్ పారం'లు దొరుకును తమ దరఖాస్తులకు ఈ పారాలను దరఖాస్తుదారులు జతపరచవలెను.

'ధరల పెరుగుదలను నిరోధించాలి'

అఖిలపక్షధరల నిరోధక సమితి ఆధ్వర్యాన ఊరేగింపు

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

విజయవాడ ఆగస్టు 31— అధిక ధరలకు నిరసనగా ఎట్టణ ప్రజలకు మంచి రకం బియ్యం సరఫరా చేయాలని, పంచిజీల అక్రమ నిల్వలను అరికట్టాలని కోరుతూ గత ఆదివారంనాడు ఎట్టణ అఖిలపక్ష ధరల నిరోధక సమితి ఆధ్వర్యాన ఊరేగింపు జరిగింది.

చౌకబియ్యం డిపోలను పెంచాలని బ్లాక్ మార్కెట్ దారులను శిక్షించాలని ప్రదర్శనలు నినాదాలుచేస్తూ ఊరేగారు.

గాంధీనగరంలో అఖిలపక్ష సమితి ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది సమితి కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. బియ్యం పరిస్థితి ఆధ్వాన్నంగా వుందని, రానున్న మాసాలలో పరిస్థితి మరింతగా గడ్డుగా వుండగలదని ఇటి పరిస్థితిలో విధ రాజకీయ పార్టీలు కలసికట్టుగా ఆందోళన చేయవలసిన అవసరత ఎంతైనా కలదని అయన తెలియచేశారు.

ఎమ్మెల్సీ తమ్మన శ్రీ ప్రకాశ్‌చంద్ర శర్మ మాట్లాడుతూ దేశంలోని పరిస్థితులన్నీ ప్రభుత్వ రంగంలో నే జరిగితే బాగుండుండేది. ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో నడిచే పరిశ్రమలు ఆధ్వాన్నంగావున్నాయని కారణ సంక్షేమం బాగుండనిదే దేశ సంక్షేమం జరగదం కల్ల అని అన్నారు కాసనసభ్యులుగా ప్రజల కోర్కెల సాధనకు ఎల్లవేళలా కృషిచేస్తామని అయన హామీ ఇస్తూ, ప్రభుత్వ ఆసమర్థత పక్షపాత ధోరణి వల్లనే బ్లాక్ మార్కెట్లు జోరుగా సాగుతున్నదని విమర్శించారు.

కాసనసభ్యులు శ్రీ ఎస్. వి ఎస్ సుబ్బరాజు ప్రసంగిస్తూ మనం మూడు ప్రణాళికలను జరుపుకున్నా దాదాపు 18 వేలకోట్ల రూపాయలను ఖర్చుచేసినా మన వ్యవసాయ రంగం వెనకబడే వున్నదని. అధికారంలో వున్న పెద్దలు తమ అధికారాన్ని ప్రజాసేవకై వినియోగించవలెకాని, పెత్తనంచెలాయించడానికి కాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

పటణ కాంగ్రెసు, మజ్దూర్ సంఘం తరపున శ్రీ కె ఎస్ దాసు వందన సమర్పణం చేశారు నాయకులు భద్రాచలం, పాల్వంచలో ప్రసంగించడానికి వెళ్ళారు.

మాజీ మంత్రి శ్రీ ఎం. ఎస్ లక్ష్మీ నరసయ్య, కాసన సభ్యులు శ్రీయుతులు ఎం. సుబ్బారెడ్డి మూర్తిరాజు, వి వి కేశవరావు రామగోపాలరెడ్డి సుధాకరరావు ప్రభృతులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

ప్రముఖులపై దౌర్జన్యం

కొత్తగూడెం ఆగస్టు 31— ఎల్లందు తాలూకాలో ప్రముఖ కాంగ్రెసు నాయకులు, ఖమ్మంజిల్లా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ లక్కినేని నరసయ్య, బోదులు శ్రీ లక్కినేని వెంకటేశ్వరరావు 24వ తేదీ ఉదయం ఆయుధుగురు గూండాలతోటి తీవ్రంగా గాయపడ్డారు.

"వసంతోత్సవాలకంటె బియ్యం సరఫరా ముఖ్యం"

రెవిన్యూ అధికారులకు కొత్తగూడెంసభలో శ్రీ జలగం వెంగళరావు హెచ్చరిక

ప్రభుత్వం దివాళాకోరు విధానాలపట్ల సయోధ్య నాయకుల తీవ్ర విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కొత్తగూడెం ఆగస్టు 31— "బియ్యం లేక ఒక ప్రక్క ప్రజలు పస్తులు చస్తుంటే, వర్తకుల వద్ద సుమారు రు 70 వేల విలువైనవి బియ్యాలను ప్రోగుచేసి రెవిన్యూ అధికారులు వసంతోత్సవాలను జరుపుకోవడం ఏమి సబబు?" అని మొన్న ఇక్కడ జరిగిన సభలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మెంబర్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ప్రశ్నించారు

స్థానిక రెవిన్యూ అధికారుల అశ్రద్ధ వల్లనే బియ్యం, గోధుమ వంటివి పక్రమంగా ఎంపికే కావడంలేదని, వసంతోత్సవాలపట్ల రెవిన్యూ అధికారులు వహించిన శ్రద్ధ ఆహార ధాన్యాల సరఫరా ఎక్కడా కనబడనంతే పరిస్థితి మెరుగుపడేదని, వసంతోత్సవాలపేరిట వందలు, వేలు విరాళాగా ఇచ్చిన వారుకాస్తు బహిరంగా బ్లాకుమార్కెట్టు అవలంబిస్తున్నారని, వసంతోత్సవాలు జరుపుకోవడం రాజులు చక్రవర్తులకే చెల్లిందిగాని, రెవిన్యూ అధికారులకు కాదని అయన విమర్శించారు.

శ్రీ జలగం వెంగళరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, మైనింగ్‌రెగ్యులేషన్సు ఆటంకంవల్ల కొత్తగూడెం ప్రదేశంలో స్థానిక ఫ్రీ పాలన వీలుకావడంలేదని అందుకు ముమిసిపల్ చట్టంలో సవరణలను తేవలెనని అన్నారు. సింగరేణి కాలరీస్ వారు ఎల్ఫ్రాబలేయనిదే ఇక్కడ మంచినీటి సరఫరాగాని, విద్యుచ్ఛక్తి సరఫరాగాని జరగడంలేదని అయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కర్షక సంఘం మరీ బిగబారిపోయినదని, ఉద్యోగులను విరుద్ధోగులుగా చేయడం. ప్రభుత్వం చక్కుబేటు బ్యాంకులలో చెల్లని స్థితిలావడం వివరిస్తూ అయన కొన్ని ఉదాహరణలిచ్చారు. ఈ విధానం ఇంకా కొనసాగితే శేరళలోలవలె మనరాష్ట్రంలో కూడా అనిశ్చిత పరిస్థితి ఏర్పడక తప్పదని శ్రీ వెంగళరావు హెచ్చరించారు

రాష్ట్ర ప్రభుత్వంలోని నాయకుల పక్షపాత వైఖరిపట్ల అసంతృప్తిగా వాస్తవ విషయాలను చేకరించేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పర్యటిస్తున్న కాంగ్రెసు పరిశీలకవర్గం నాయకులు మొన్న కొత్తగూడెం వచ్చిన సందర్భంగా ఎట్టణ కాంగ్రెసు, సింగరేణి కాలరీస్ మజ్దూరు సంఘం వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. సుమారు నాలుగు వేల మంది సభకు హాజరయారు కొత్తగూడెం పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ చేకూరి కాశయ్య సభకు అధ్యక్షత వహించారు.

తొలుత శ్రీ పామగంటి నిత్యయ్య ప్రసంగిస్తూ ఎన్ని ఎన్నికలు చేసినా, అసెంబ్లీలో ప్రశ్నించినా కేవలం పక్షపాత వైఖరితోనే ముఖ్యమంత్రి శ్రీయుతులు ఈ ఎట్టణానికి మునిసిపాలిటీ కాని, టౌన్‌షిప్‌గాని ఏర్పాటుచేయడంలేదని విమర్శించారు.

మాజీమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ, కాంగ్రెసు కారిక సిద్ధాంతాలు కాకతాళీయపైనే నిలిచిపోయాయని విమర్శించారు కాంగ్రెసు అనైక్యతవల్ల ప్రభుత్వం వర్గానికి ఒక విధంగా, సయోధ్య వర్గానికి ఒక విధంగా స్థానిక పరిపాలనలో రుద్దుతూ మాయస్తూ పాలక పక్షం శోకం కల్పించుకుంటున్నదని అయన అరోపించారు.

మరొక మాజీ మంత్రి శ్రీవిడతల రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలోని పరిశ్రమలన్నీ ప్రభుత్వ రంగంలో నే జరిగితే బాగుండుండేది. ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో నడిచే పరిశ్రమలు ఆధ్వాన్నంగావున్నాయని కారిక సంక్షేమం బాగుండనిదే దేశ సంక్షేమం జరగడం కల్ల అని అన్నారు కాసనసభ్యులుగా ప్రజల కోర్కెల సాధనకు ఎల్లవేళలా కృషిచేస్తామని అయన హామీ ఇస్తూ, ప్రభుత్వ అసమర్థత పక్షపాత ధోరణివల్లనే బ్లాక్ మార్కెట్లు జోరుగా సాగుతున్నదని విమర్శించారు.

కాసనసభ్యులు శ్రీ ఎస్. వి ఎస్ సుబ్బరాజు ప్రసంగిస్తూ మనం మూడు ప్రణాళికలను జరుపుకున్నా దాదాపు 18 వేలకోట్ల రూపాయలను ఖర్చుచేసినా మన వ్యవసాయ రంగం వెనకబడే వున్నదని. అధికారంలో వున్న పెద్దలు తమ అధికారాన్ని ప్రజాసేవకై వినియోగించవలెకాని, పెత్తనంచెలాయించడానికి కాదని రాష్ట్ర ప్రభుత్వాన్

మిజోవిద్రోహులదాడి: ఇద్దరు ఇండియా జవాన్ల మరణం

షిలాంగ్, ఆగస్టు 31 — మిజో హిల్స్ జిల్లా ఎత్తైన రంగంలో విజయోత్సవ రంగంలో భారతీయ భద్రతాదళంపై మిజో తిరుగుబాటు దారులు ఆకస్మికపు దాడి జరపగా ఇద్దరు ఇండియా జవాన్లు మరణించినట్టు మొన్న ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఈ దాడి ఆగస్టు 17 వ తేదిన జరిగింది.

భారతీయ భద్రతా దళంలోని మరిఇద్దరు జవాన్లు ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. భారతీయ సైనికులు ఎదురుకాల్పులు జరిపారని మిజో తిరుగుబాటుదారులకు విశేష నష్టాలు కలిగాయని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాలు ఆహార మంత్రి శ్రీ పి. కె. ఘోష్ ఆగస్టు 29వ తేదీన మాట్లాడుతూ తేయాకు తోటల యజమానులు తమ మిగులు భూములను వారి పండించడానికి ఉపయోగించాలని తాను ఆదేశించినట్టు తెలియజేశారు.

హానోయ్‌పై దాడులలో విరామానికి అవకాశాలు

పరిశీలనకు తాము సిద్ధంగా వున్నట్టు అమెరికా విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 31 — ఉత్తర వియత్నాంపై విమానదాడులను కొంత కాలం విరమించడానికి గల అవకాశాలను పరిశీలించడానికి అమెరికా సుముఖతను విదేశాంగ శాఖ నిన్న వ్యక్తం చేసింది.

దక్షిణ వియత్నాం ప్రభుత్వం, గెరిల్లాల మధ్య సంభాషణలు ఆ రెండు పక్షాలపై ఆధారపడి వుండగలవని విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్‌గా తాను ఎన్నికైతే ఉత్తర వియత్నాంపై విమాన దాడులను కొంతకాలంపాటు విరమించవలసిందిగా కోరగలనని దక్షిణ వియత్నాం సాయుధ దళాల ప్రధానాధికారి గుయెన్ కావో థియూ చేసిన సూచనపై అడిగిన ప్రశ్నలకు విదేశాంగశాఖ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

1200 మంది ఖైదీల విడుదల

సైగాన్, ఆగస్టు 31 — క్వాంగ్ గై నగరంపై నిన్న తెలవారుఝామున వియత్కాంగ్ గెరిల్లాలు దాడిచేసి 1200 మంది ఖైదీలను విడుదలచేసినట్టు సైనిక వర్గాల వారు చెప్పారు.

వియత్కాంగ్ గెరిలాలు మోర్టార్లతో ఈ నగరంపై దాడి చేశారు.

ఈ దాడిలో ఎంతమంది గెరిల్లాలు పాల్గొన్నదీ తెలియరాలేదు.

అమెరికా స్థావరాలపై దాడుల కొనసాగింపు

అమెరికా ప్రభుత్వ స్థావరాలపై వియత్కాంగ్, ఉత్తర వియత్నాం సేనలు నిన్న కూడా దాడులు కొనసాగించినవి.

సైగాన్‌కు ఈశాన్యదిశగా 335 మైళ్ళ దూరంలోవున్న క్వాంగ్‌గై నగరంలో ప్రభుత్వ సేనల ప్రధాన కార్యాలయంపైన, అమెరికా సంకీర్ణదళాల శిబిరంపైన వియత్కాంగ్ గెరిల్లాలు మోర్టార్లతో దాడిచేశారు.

ఈ దాడిలో ఒక అమెరికన్ మరణించగా మరి 12 మంది గాయపడినట్లు ప్రభుత్వ వర్గాలవారు తెలియజేశారు.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం

గుంటూరు, ఆగస్టు 31 — ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంఘం రాష్ట్రసమితి, 8వ జాతీయ మహాసభ ఆహ్వాన సంఘం సమష్టి సమావేశం సెప్టెంబరు 3 వ తేదీ ఉదయం పదిగంటలకు విజయవాడ గోపాలరెడ్డి రోడ్డులోని స్టూడెంట్స్ అకాడమీలో జరుగుతుంది

వియత్నాం పోరులో కమ్యూనిస్టులకు చైనా మద్దతు

పీపుల్స్ డైలీ పునరుద్ఘాటన

హాంకాంగ్, ఆగస్టు 31 — వియత్నాం యుద్ధంలో కమ్యూనిస్టు సేనలను జయపరచడానికి ఎట్టి త్యాగాలనైనా చేయగలమని కమ్యూనిస్టు చైనా మొన్న పునరుద్ఘాటించింది.

వియత్నాం యుద్ధంపై మావో ప్రకటన నాలవ వార్షికోత్సవం సందర్భంలో "పీపుల్స్ డైలీ" సంపాదకీయంలో ఈ విధంగా పునరుద్ఘాటించారు.

వియత్నాం పోరులో సమితి జోక్యం

అమెరికన్ సెనెటర్ల విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 31 — వియత్నాం యుద్ధంలో ఐక్యరాజ్య సమితి ఎలా ఒక తర్కగైకొనాలని అమెరికా సెనేటర్ల బృందం ఒకటి మొన్న కొత్తగా విజ్ఞప్తి చేసింది.

సమితి జోక్యానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, అయితే ఇప్పటి వరకు సమితి నిర్మాణాత్మకమైన తర్కగైకొనలేదని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఐక్యరాజ్యసమితి తర్క వియత్నాం సమస్య కాంతియుత పరిష్కారానికి తోడ్పడితే అది చాలా హర్షించదగినట్టిదని విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది.

కాంటన్‌నుంచి వెలాది పౌరుల హాంకాంగ్ వలస

అంతర్యుద్ధం ఫలితంగా

హాంకాంగ్, ఆగస్టు 31 — చైనా నుంచి పెద్దయెత్తున హాంకాంగ్‌కు వలస వెళ్ళకుండా నిరోధించడానికి సరిహద్దులలో చైనావారు గట్టి ఏర్పాట్లు చేసినట్టు కాంటన్‌నుంచివచ్చిన ప్రయాణీకులు చెప్పారు.

మావోవేటుంగ్ అనుయాయులకు, వ్యతిరేకులకు మధ్య తీవ్రపోరాటం జరుగుతున్న దృష్ట్యా వేలాదిమంది కాంటన్ పౌరులు ఆ నగరాన్ని విడిచిపెడుతున్నట్టు ఆ ప్రయాణీకులు తెలియజేశారు.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో అంతర్యుద్ధం ప్రజలరిల్లబడ్డవని హాంకాంగ్ వచ్చిన ఒక చైనీయుడు చెప్పాడు.

కాంటన్‌నుంచి కనీసం 50 వేలమంది పారిపోయారని, వారు హాంకాంగ్‌లో స్థిరపడ్డానికి యత్నిస్తున్నారని ఆ ప్రయాణీకుడు తెలియజేశాడు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 31 —

వెండి 1 కిలోగ్రాము	864.00
" 10 గ్రాములు	3.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	430.00
పాలకొల్లులో	410.00
అమలాపురంలో	400.00

ధాన్యం

అక్కుపట్ట వెంబర్లు	81.13
	87.13

బియ్యం

అక్కుపట్ట వెంబర్లు	66.50
	76.02

అపరాలు

కందులు	127.00
మినుములు	181.0
పెసలు (కొత్తవి)	103 0
శనగలు	175.00
వేరుశనక్కాయ	108.69
వేరుశనగ పప్పు	162.50
వేరుశనగ నూనె	293.20

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాదు, ఆగస్టు 31 — (శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఎన్నారై. బోర్డ్ నెం. 48989)

[ధరలు 100 కి. గ్రా. లకు]

ఎనుపు	240.00	255.00
కందులు	130.00	135.00
ఎర్ర కందులు తిన్నవి	120.00	125.00
పెసలు	100.00	105.00
మినుములు	175.00	195.00
శనగలు	170.00	17 .00
ఇంపలు	66.00	68.00
నత్తి గింజలు	65.00	58.00
ఎలుకసూనె	30.00	—
ఎద్దు కందిపప్పు	180.00	183.00
పిన్న కందిపప్పు	170.00	172.00
మినపపప్పు	280.00	288.00
పెసరపప్పు	150.00	165.00
ఎర శనగపప్పు	210.00	—
ఇలాతికాయ	70.00	180.00
ఉలియాలు	85.00	175.0

శనగపప్పు	210.00	215.0
బెల్లం	170 00	200.00
మిర్చి	180.00	250.00
దంతవంతు	150.00	405.00
ఉల్లిగడ్డలు	20.00	30.00
గోధుమలు	14 0.00	145.00
జొన్నలు	75.00	80.00
నువ్వులు [తెల్లవి]	180.00	210.00
ఎర్ర గోధుమలు	—	—
నల్ల గోధుమలు	—	—
ఇలాతి పలకలు చిన్నవి	110.00	122.00
ఇలాతి పలకలు పెద్దవి	180.00	185.00
ఆముదాలు	113.00	115.00
తైదలు	68.00	69.00

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada 2
Editor: Narla Venkateswararao

త్వరలో : శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్ - గుంటూరు

1-9-67 నుండి
నవరంగ్, లీలామహల్ - విజయవాడ
లీలామహల్ - విశాఖపట్నం
రోజూ 3 ఆటలు; ఆదివారం ఉదయం ఆట కూడా కలదు.



భయంకర జ్వాలా యుద్ధం
(సినిమాస్కోప్ కలర్)

Suvarna

3 వ, వారం
విజయవాడ-శేష్ మహల్
గుంటూరు — నాజ్ లిటిల్ బిగ్ (ఎసి)
త్రివేణి — రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్

ఎరౌండ్ ది వరల్డ్
మ్యూజిక్: శంకర్ జైకిషన్ — వెరైటీ రిలీజ్
నిర్మాత, దర్శకుడు పచ్చి
NAVARANG
GEMINI Arts

నిలువనీందలు లాకుండా విజయానికి పట్టిన నాడు చిందుల్లో చూస్తారు.
విజ్ఞాన వినోదాలు కావాలంటే విజయానికి పట్టిన నాడు మా సినిమా చూడండి.

నభూతో నభవిష్యతి మేటి మేనపులు శేషాబాష్ అంటున్నారు.
రోజంతా కష్టించి అలసిపోయిన కార్మిక, కర్షకులు పసందైన విందు అంటున్నారు. వయసువచ్చిన నిండు మనసు కలవారికి నిండుగా మిగిలేవా? అంటున్నారు.